# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 12, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి

- ప్రతి పదవ తరగతి విద్యార్థికి కనీసం 8.0పైగా జీపీఏ వచ్చేలా కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - సంక్షేమ వసతి గృహాలపై రివ్యూ



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోనే సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అన్ని విధాల మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

### మహిళ సంఘాల రుణాలు

# పక్కదారి



2లో..

## "శ్రీనిధి" వసూళ్లతో వెలుగు చూస్తున్న అక్రమాలు

సిరిసిల్ల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : మహిళ సాధికారత కోసం స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా అనేక రకాల ఆర్థిక స్వాలంబన కోసం రుణ సదుపాయం కల్పిస్తోంది. బ్యాంకు లింకేజీ ద్వారా పొదుపు సంఘానికి మంజూరయ్యే రుణాల నుంచి వడ్డీ లేకుండా సభ్యులు రుణాన్ని తీసుకోవచ్చు. ఆ పొదుపు సంఘం పరిధిలోని డివిజన్ సమాఖ్య పొదుపులోంచి పట్టణ సమైక్యనుంచి శ్రీనిధి బ్యాంకు నుంచి సెప్ ద్వారా రుణాలు పొందే అవకాశం కల్పించింది. స్వశక్తి మహిళ పొదుపు సంఘాల్లో తీసుకున్న వాళ్ళు రకరకాల రుణాలను సద్వినియోగం చేసుకొని తిరిగి తీసుకున్న అప్పులను చెల్లిస్తూ ఎంతోమంది స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొంతమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దు
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి
- వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రతి హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు మౌలిక వసతుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహించిన వార్డెన్ల్‌పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ హెచ్చరించారు.




2లో..



2లో...

## గాడి తప్పిన ప్రైవేట్ ఆసుపత్రులు

- విచారణలో తప్పించుకుంటున్న వైద్యులు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పట్టించుకోని సంబంధిత అధికారులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ.. ప్రైవేట్ ఆసుపత్రులు ధనార్జనే ధ్యేయంగా అసుపత్రులలో లింగానిరారణ పరీక్షలు నిర్వహిస్తూ.. వేలాది రూపాయలు దోచుకుంటూ భృణహత్యలకు పాల్పడుతున్నారు.

# గాడి తప్పిన ప్రైవేట్ ఆసుపత్రులు

మొదటి పేజీ తరువాయి...

మరోపక్క రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం అడ్డదారిలో కుళ్లగొడుతూ.. కోట్లకు పడగలెత్తిన ఆసుపత్రుల డాక్టర్లు తప్పులు చేస్తూ.. చట్టం కళ్లు కప్పుతూ వారికి ఉన్న డబ్బు బలం, రాజకీయ, అధికార బలంతో తప్పించుకుంటూ సమాజంలో వైట్ కాలర్ దొరల్లాగా చలామణి అవుతూ చేసిన నేరాల నుండి తప్పించుకుంటున్నారు. ఏ నేరం చేయని పొట్టకూటి కోసం ప్రైవేట్ ఆసుపత్రుల్లో చిన్నపాటి ఉద్యోగాలు నమ్మకంగా చేస్తున్న వారి కింది సిబ్బందిపై నేరాలు మోపుతూ.. వారిని ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రలోభాలకు గురిచేస్తూ.. వారి కింది స్థాయి ఉద్యోగులే తప్పిదాలు చేసినట్లు నివేదికలు సృష్టిస్తూ.. వారితో ఒప్పింపజేసి, హుజురాబాద్, జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు అనేక అవకతవకలకు పాల్పడుతూ.. వారి వద్ద పనిచేస్తున్న చిన్న చిన్న ఆర్ఎంపి డాక్టర్లు, పిఆర్వోలు, రిసెప్షనిస్టులను బలిచేస్తు.. జైళ్ల పాలు చేస్తున్న సంఘటనలు సభ్యసమాజాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాయి. ఇటీవల హుజురాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హోం సిబ్బంది, జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి ఆసుపత్రి పిఆర్వోను భృణ హత్యల సంఘటనలో హుస్నాబాద్ పోలీసులు నాలుగు మాసాల పాటు విచారణ జరిపి, ఆవులను వదిలివేసారు.. లేగలను జైల్లో వేసారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. 14 వారాల నుండి 20 వారాల వరకు ఉన్న మహిళల గర్భాలను లింగానిర్ధారణ పరీక్షలు నిర్వహించి, (అబార్షన్లు) భృణహత్యలు చేసే పరిజ్ఞానం ఆసుపత్రి డాక్టర్లకు ఉంటుందా... అందులో పనిచేస్తున్న సిబ్బందికి ఉంటుందా.. అంటూ మేధావి వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు సొమ్ములకు ఆశపడి చేస్తున్న దుర్మార్గపు పనులకు ఆబార్షన్లు చేసిన, పెద్ద చదువుల చదివిన డాక్టర్లను ఎండి డిజివోలను, సర్జన్‌లను సంఘటనలకు బాధ్యులైన వారిని పోలీస్ ఉన్నతాధికారులు విచరణలో వారిపై కేసులు మోపాలి తప్ప.. విచారణలు గాడి తప్పుతుండడంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న సరిగ్గా ఇంజక్షన్ ఇవ్వరాని సిబ్బందితో, రిసెప్షనిస్టు, ఆసుపత్రి పిఆర్వోల మీద అబార్షన్ చేయించిన తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేసి, బాధ్యులైన వైద్యులను విదిలిపెట్టడం సిబ్బందిని జైల్లో పెట్టడంపై కరీంనగర్ పాత జిల్లా పరిధిలో సభ్య సమాజం తలలు పట్టుకుంటున్నారు. కరీంనగర్ జిల్లాలోని డిఎంఅండ్‌హెచ్‌వో, ఉన్నతాధికారులకు జమ్మికుంట పట్టణంలో మూడు ప్రైవేట్ ఆసుపత్రులు, హుజురాబాద్ పట్టణంలో రెండు ప్రైవేట్ ఆసుపత్రులు సంవత్సరాల తరబడి కేవలం లింగానిర్ధారణ పరీక్షలకు.. భృణహత్యలకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకుని, డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న వారిపై జిల్లా వైద్య ఉన్నతాధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఈరోజు వరకు ఎలాంటి చర్యలు లేవు.. గర్భవిచ్చిత్తి చేసుకున్న మహిళలు సైతం జిల్లా అధికారుల విచారణలో



సైతం వాస్తవాలు వెల్లడించిన, వారి రోదనలు పట్టించుకున్న వారే కరువయ్యారు. ప్రింట్ మీడియా.. ఎలక్ట్రానిక్ మీడియాలలో జరిగిన సంఘటనలు ప్రసారాలు కావడంతో కరీంనగర్ జిల్లా వైద్యాధికారులు కేవలం ఆసుపత్రులను సీజ్ చేసి, చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించి, అందినంతగా దండుకుంటున్నారు. దీనికి తోడుగా నెల-2నెలల పాటు ఆసుపత్రిని మూసిఉంచి, వెనుక దొడ్డి దారి నుండి యధావిధిగా ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు ఆసుపత్రులను నడుపుతున్నారు. హుజురాబాద్ పట్టణంలోనైతే.. చెప్ప పెట్టకుండా ఆసుపత్రి పేరును సైతం మార్చి అదే స్థానంలో ఆసుపత్రులు నడుస్తున్న సంఘటనలు మన నిజాయితీ గల పాలన యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నాయి. జమ్మికుంటలో భృణహత్యలకు పాల్పడిన ప్రైవేట్ ఆసుపత్రలపై ఎళ్ల తరబడి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. తప్పిదాలు చేయడానికి అలవాటు పడిన ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి తూట్లు పొడుస్తూ, కోట్ల రూపాయలు కొల్లగొట్టిన సంఘటనలకు దారితీసాయి. హుజురాబాద్ ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది, జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రి పిఆర్వో, ఏ పాపం తెలియని ఆడపిల్ల తల్లిదండ్రులు, జైల్లో పడి కొద్ది రోజులు ఉండి, బేల్‌పై బయటకు వచ్చారు. నిజంగా హుస్నాబాద్ నుండి వచ్చిన పోలీస్ ఉన్నతాధికారులు సమగ్రమైన న్యాయ విచారణ జరుపుతే భృణ హత్యల సంఘటనలలో ఆబార్షన్లు ఆసుపత్రి డాక్టర్లు చేస్తారా...? వారి కింద పనిచేస్తున్న సిబ్బంది, పిఆర్వోలు చేస్తారా..? మనందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తప్పు చేసిన వారిని చట్టం సరైన రీతిలో శిక్షించకపోవడంతో ఏ తప్పు చేయని అమాయకులు బలవుతున్నారు. తప్పు చేస్తున్న వైద్యులు తప్పించుకోని తిరుగుతున్నారు. ఇప్పటికైన కరీంనగర్ జిల్లా వైద్యాధికారులు హుజురాబాద్, జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న భృణ హత్యలు జరుగుతున్న సంఘటనలపై హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీతో నిజానిర్ధారణ జరిపించాలని అప్పుడే అసలైన నిందుతులు బయటకు వస్తారని హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ స్, వసతి గృహాలలో నైట్ డ్యూటీ వచ్చే ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాస్టల్లో విధులు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులకు ఉన్న చిన్న సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు. ప్రతి 10వ తరగతి విద్యార్థి కనీసం 8.0పైగా జిపిఎతో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి నాగలైశ్వర్, జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్, డిపిడిఓ కవిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల జిల్లా బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వెల్ఫేర్,హెచ్‌ఎం ప్రిన్సిపల్‌తో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు.బుధవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో రెసిడెన్షియల్,జూనియర్ కళాశాల కెజిబివి ప్రభుత్వ ప్రైవేట్ హాస్టల్లో ఉన్న మౌలిక వసతులపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ప్రతి ఒక్క హాస్టల్లో నాణ్యమైన మెనూ ప్రకారం భోజనాన్ని త్రాగునీరు,అందించాలని కోరారు.లేనియెడల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.వివిధ హాస్టల్లో ఉన్న మైనర్ రిపేర్లకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్యం పట్ల ప్రిన్సిపల్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలిపారు.ప్రైవేట్ బిల్డింగ్ ఓనర్స్ బిల్లులను వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అధికారులు, సాయిబాబా, రాజుకుమార్, చిత్రు, డిఈవో, జగన్‌మోహన్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళ సంఘాల రుణాల పక్కదారి

మొదటి పేజీ తరువాయి...

మహిళా సంఘాల ద్వారారుణాలను పొందేందుకు పొందుపరిచిన నిబంధనలోని కొన్ని రుసువులు రుణాలపై సభ్యులకు సంపూర్ణ అవగాహన లేకపోవడం కారణాలతో కొంతమంది రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) కొన్ని సంఘాల ఆర్గనైజర్లు నిధులను దారి మళ్లిస్తూ స్వప్రయోజనాలకు వినియోగిస్తున్నారని విమర్శలు జిల్లాలో వెల్లువెత్తుతున్నాయి.

**మహిళా సంఘాల పర్యవేక్షణ కరువు :** క్షేత్ర స్థాయిలో మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారా..! తిరిగి అప్పులు చెల్లిస్తున్నారా..! నిబంధనల మేరకు సంఘాలను నిర్వహిస్తున్నారా.. వాటిని పరిశీలించేందుకు కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవో) వారిపై టిఎంసి, ఎండిఎంసి, డిఎంసి, వారందరిపై ప్రాజెక్టు డైరెక్టర్ ఉన్నారు. మహిళ సమాఖ్యలతో పాటు అదనపు సంక్షేమ పథకాల బాధ్యతలను కూడా వీరికి అప్పగిస్తున్నారు.



**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో :** సిరిసిల్ల పట్టణంలోని ఒక స్లమ్ సమైక్య పై సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో ముగ్గురు



మహిళలు ఆర్పిపై ఫిర్యాదులు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 88 సమైక్యలకు 88 మంది ఆర్పీలు ఉన్నారు. వీరంతా పట్టణ సమాఖ్య కంట్రోల్లో పనిచేస్తున్నారు. పట్టణ సమైక్య రిసోర్స్ పర్సన్ ఆధ్యర్యంలో నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్వశక్తి మహిళా సమైక్యాలకు శ్రీనిధి ద్వారా కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసింది. పురపాలక సంఘాల పరిధిలో ఉన్న మహిళా సంఘాల రుణాలు తీసుకున్నాయి.

# ఆరోగ్యభీమా కుటుంబానికి అండ

**డివిజన్ మేనేజర్ బోగ శ్రీనివాస్**

**మానరొండూర్, ప్రభాతవార్త :** ప్రజలందరు ఆరోగ్య భీమా తప్పనిసరి చేసుకోవాలని, దీని ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు భీమా అండగా ఉంటుందని డివిజన్ మేనేజర్ బోగ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ సెల్స్ మేనేజర్ జాగిరం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆరోగ్య భీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ మేనేజర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్య భీమా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య భీమా తీసుకోవడం వల్ల వైద్య ఖర్చులు లేకుండా ప్రముఖ ఆసుపత్రిలో ఎక్కడ అయిన ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆక్సిడెంట్ పాలసీ ద్వారా 50లక్షలు, ఒక కోటిరూపాయలు కవరేజ్ సదుపాయంతో గర్భిణీలకు ఉచిత డెలివరీ ఖర్చులతో వైద్యం అందించే సదుపాయంతో అన్ని రకాల జ్వరాలకు వైద్యం లభిస్తుంది. సేవలను పేద ప్రజలకు ఆరోగ్య భీమా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మిసాయికుమార్, ఎంపీటీసీ పద్మాప్రభాకర్, బ్రాంచ్ మేనేజర్ కాదర్ల శ్రీనివాస్, సెల్స్ మేనేజర్ జాగిరం శ్రీకాంత్, విజన్ హాస్పిటల్ కోఆర్డినేటర్ పనిద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్,లైటింగ్, రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి
- గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి
- కరీంనగర్ సీపీ మహంతి

మానకొండూర్, ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కరీంనగర్ సీపీ అభిషేక్‌మహంతి అధికారులకు సూచించారు. బుధవారం మానకొండూర్ గ్రామచెరువు కట్టవద్ద జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కరీంనగర్ సీపీ అభిషేక్‌మహంతి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ అభిషేక్‌మహంతి మాట్లాడుతూ మానకొండూర్ చెరువులో జరిగే గణేష్ నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ నిమజ్జనం రోజున వాహనాల రాకపోకలు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. మానకొండూర్ చెరువుకట్ట వద్ద తిమ్మాపూర్, మానకొండూర్, కరీంనగర్ పట్టణంలో నుండి వందలాది విగ్రహాలు చెరువులో నిమజ్జం కోసం తరలిరానున్న దృష్ట్యా తగుచర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం వద్ద భారీ



క్రేన్లు, విద్యుత్ దీపాలు, రక్షణ కంచెలు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈనెల 16న జరిగే గణేష్ నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ వెంకటరమణ, టౌన్ ఏసీపీ నరేందర్, మానకొండూర్ ఇంచార్జ్ సీఐ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి లింకు కాలువ మట్టి దొంగతనం

- దండిగా జేబులు నింపుకుంటున్న జెసిబి, టిప్పర్ యజమానులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం వద్ద ఉన్న వరద కాలువ (లింక్ కాలువ) మట్టిని కొందరు వ్యక్తులు గత కొన్ని రోజులుగా వెంకట్రావుపల్లి గ్రామం పక్కన ఉన్న కాల్వ మట్టి ప్రతిరోజు రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 4 గంటల వరకు అక్రమంగా మట్టిని తరలిస్తూ టిప్పర్ల యజమానులు, జెసిబి యజమానులు దండిగా సొమ్ములు జేబులు నింపుకుంటున్నారు. మాకు ఎవరు అడ్డు చెప్పరు అని ప్రతి రోజు రాత్రి మట్టి మాఫియా జోరుగా నడుస్తుంది, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తూ దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న మట్టి తరలింపు కారణంగా ఈరోజు సాయంత్రం ఉన్న మట్టి రేపు ఉదయం చూసేసరికి పూర్తిస్థాయిలో మట్టి అదృశ్యమైందని పలువురు గ్రామ ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం తోనే అక్రమార్కులు మట్టి దందాను యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అక్రమ మట్టి తరలింపును కట్టడి చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## రైతులపై భారం పత్తాలేని పశుభీమా పథకం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

రైతులకు భారంగా మారిన పశువుల భీమ పథకం రెండేళ్లుగా ఈ పథకం అమలుకు నోచుకోవడం లేదు.పశువులు ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే పాడి పశువుల భీమా పథకం ద్వారా ఆర్థికంగా నష్టపరిహారం అందకపోవడంతో పాలపై వచ్చే ఆదాయాన్ని రైతులు కోల్పోవడం జరుగుతుంది.ఈ పథకం రెండేళ్ల నుంచి అమలులో లేకపాడి రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది.పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని పాడి రైతులు కోరుతున్నారు.కాగా జిల్లా వ్యాప్తంగా రైతులపాల ఉత్పత్తి గౌరెపెంపకంపైనే ఆధారపడుతున్న రైతులకు శుభభీమ పథకాన్ని అమలుపరచాలని కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం లారీ యాజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటానికి సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు. అనంతరం బాణా సంచా కాల్చి సంబురాలు చేపట్టారు. వడ్ల టెండర్, ఎన్టీపీసీ లోడింగ్, బొగ్గు లోడింగ్, ఆర్ఎఫ్‌సిఎల్ లోడింగ్‌లో రామగుండం లారీ యాజమానులకు అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకులు కడారి సంతోష్ రావు, దామోదర్ రెడ్డి, బాబు రావు, నరసింహా రెడ్డి, పాండు రంగారావు తదితరులున్నారు.

## గణనాథుడికి 108 భోగాలతో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని ఆర్యవైశ్య భక్త మండలిచే ఏర్పాటు చేసిన గణేశుడికి బుధవారం రాత్రి 108 భోగాలతో అభిషేకం నిర్వహించారు.వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు మండపానికి తీసుకువచ్చిన 108 భోగాలతో అభిషేకం నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు,మహిళ భక్తులు పాల్గొన్నారు.

## అబ్బాపూర్‌లో వైద్య శిబిరం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

వాతావరణ ప్రభావం వల్ల జ్వరాలు ప్రబలుతున్న సందర్భంగా గొల్లపల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.వైద్య సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో పారిశుద్ధ పనులను ఎంపీడీఓ వోదెల రామకృష్ణ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాగు జాగ్రత్తలు పాటించాలని అరుబైట పాత సామాన్లు ఉంచవద్దని దోమ తయారు కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృపాకర్,కార్యదర్శి నవీన్,సిబ్బంది పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## బాకీ చెల్లించలేదని దాడి

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు, కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త.

వ్యవసాయం కోసం ఫర్టిలైజర్ షాప్‌లో తీసుకున్న ఎరువులకు సంబంధించిన బాకీ చెల్లించలేదని రైతుపై షాపు యాజమాని దాడి చేసి గాయపరిచిన సంఘటన ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు నిమ్మతి శ్రీనివాస్ అదే గ్రామానికి చెందిన పరికిపండ్ల విద్యా సాగర్ అనే ఎరువుల దుకాణం నిర్వహకుని వద్ద ఎరువులను ఉద్దెరగా తీసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బాకీ చెల్లించాలని మంగళవారం శ్రీనివాస్‌ను విద్యా సాగర్ అడిగాడు. ఈ క్రమంలో మాటమాట పెరిగి విద్యా సాగర్ శ్రీనివాస్‌పై దాడి చేయడంతో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయం అయ్యింది. దీనిపై ముత్తారం పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ తండ్రి రాజయ్య ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సీతంపేటలో సివిల్ సప్లై అధికారుల దాడులు

- అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారంతో రూం సీజ్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో ఓ ఇంట్లో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. అధికారులు గ్రామానికి ఉదయానే చేరుకొని అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారంతో వెళ్లి చూడగా, తాళం వేసి ఉన్నట్లు గుర్తించారు. దీంతో గ్రామస్తుల సమక్షంలో సివిల్ సప్లై అధికారులు రూంను సీజ్ చేశారు. ఈ అక్రమ బియ్యం ఎవరివనేది తెలియాల్సి ఉంది. కాగా గురువారం సివిల్ సప్లై అధికారులు సీజ్ చేసిన రూంను తనిఖీ చేయనున్నట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి సివిల్ సప్లై డిటి రవీందర్ రెడ్డి, ఎఫ్ఐ మల్లికార్జున్, ఆర్ఐ రాజబాపు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తీ పౌల్ట్రీ ఫామ్‌లో అక్రమంగా నిలువ ఉంచిన 108 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు తెలిపారు. కాగా అయిదుగురిపై కేసు నమోదు చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వివరించారు. ఇందులో రెండు ఆటోలు సీజ్ చేయగా ఒకరు మాత్రం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## రూ.లక్ష ఎల్వోసి అందజేసిన ప్రభుత్వ విప్

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన అంగలి సంతోష్ చికిత్స నిమిత్తం రూ.లక్ష ఎల్వోసిని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం అందజేశారు. అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ కుటుంబం రెక్కడితే కాని డొక్కాడని పరిస్థితి ఉందని స్థానిక నాయకులు విప్ దృష్టికి తీసుకెళ్లగా త్వరగా స్పందించి రూ.లక్ష ఎల్వోసి మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, మండల ఉపాధ్యక్షులు నంది మల్లారెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం, మండల యూత్ నాయకులు కుంచె రాజేందర్ పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంభన.. స్వయం సమృద్ధికి దోహదం

**-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి**

**- బొమ్మెన, కథలాపూర్‌లో యూనిట్స్ ప్రారంభం**

కథలాపూర్, ప్రభాతవార్త



ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంభన.. స్వయం సమృద్ధికి దోహదపడు తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొమ్మెన గ్రామంలో ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా యుమునా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో రూ. 8లక్షలతో టైలరింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, మండల కేంద్రంలో వినాయక స్వయం స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో రూ. 3లక్షల ఏర్పాటు చేసిన నాటుకోళ్ల మదర్ యూనిట్‌లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలనే సదుద్దేశంతో ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, ఏటా రూ. 20వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతూ మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకుపోతున్నామని విప్ అనా ్నరు. కథలాపూర్ మండల పరిధిలో అరుణోదయ మండల సమైక్యలోని 33గ్రామ ఐక్య సంఘాలలో 910స్వయం సహాయక సంఘాలోని 11360మంది సభ్యులు ఉన్న వారిలో ఎవరైతే ఉపాధి పరిశ్రమలు పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారో వారికి రూ. 40కోట్ల రుణాలు ఇప్పించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆనాడు వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పావులా వడ్డీకే, వడ్డీలేని రుణాలను అందించారని, మళ్లీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి మహిళలకు ఇందిరా శక్తి కింద రుణాలు ఇస్తున్నారన్నారు. మండల పరిధిలో 43వేల ఎకరాలకు సాగునీరు అందించే కలిగొట సూరమ్మచెరువుకు మొన్నటి బడ్జెట్లో 325కోట్లు నిధులు వెచ్చించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 2018లో 204కోట్లతో జర్మనీ బాబును గెలిపించడానికి ఈ దసరాకు నీళ్ల ఇస్తానని హామీ ఇచ్చి ఐదు దసరాల్లో పోయిన అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని ప్రజాప్రభుత్వంలో కలిగోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువల పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 50కోట్లు కేటాయించిందని రూ. 50కోట్లతో విస్తరణ చేసే క్రమంలో శృంగేరి పీఠాధిపతుల అనుమతి కోసం మొన్నటి శృంగేరి పీఠం వెళ్లి వారికి ఆలయ నమూనాలకు చూపెట్టి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు స్వాములవారు కూడా స్వయంగా వచ్చి సందర్శిస్తానని చెప్పడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ సత్యప్రసాద్**

కోరుట్ల, ప్రభాతవార్త

వినాయక నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో సజావుగా సాగే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని నిమజ్జన వాగు, చెరువు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, ఆర్డీఓలు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదిన కోరుట్లలో గణపతుల నిమజ్జనం ఉన్నందున భారీ విగ్రహాలను క్రేన్లు, పడవల సహాయంతో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గత ఈతగాళ్లను, హెల్పర్లను అందుబాటులో ఉంచాలని, వారిని గుర్తు పట్టే విధంగా టీషర్ట్స్ అందజేయాలని, నిమజ్జన ప్రాంతాల్లో బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయించాలని సూచించారు. భారీ విగ్రహాలు ఉన్నందున కరెంట్ పోల్స్ కిందికి వంగిపోయి, వైర్లు కింది వేలాడుతున్న స్థలాల్లో షాట్ సర్క్యూట్ కాకుండా వైర్లను ప్రస్తుతానికి తీసివేయాలని, కుదరని పక్షంలో ఎత్తు పెంచాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీఓలు మధుసూదన్, శ్రీనివాస్, డీఎస్పీ రఘుచందర్, తహశీల్దార్ కిషన్, కమీషనర్ బట్టు తిరుపతి, పోలీసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఎయిడ్స్ ర హిత సమాజ నిర్మాణమే ధ్యేయమని, 2030నాటికి ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ఎస్కే మేనేజర్ సంతోష్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఎయిడ్స్‌పై అపోహలు తొలగిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుర్గా, అధ్యాపకులు గంగాధర్, నర్సింగం, వేణుగోపాల్, రమేష్ క్రాంతి, జానయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఎండి.సాజిద్‌అలీ, సిబ్బంది నాగరాజు, రమ్య, శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మట్టి విగ్రహం బహుకరణ

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామనికి చెందిన మహారాజ్ రాజ్‌కుమార్ అనే యువకుడు చిన్ననాటి నుంచి ఇంటి వద్దనే మట్టితో విగ్రహాలు తరుచు చేస్తుండే అదే కళ నైపుణ్యంతో చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి బహుకరించాడు. ఈకార్యక్రమంలో బిఆరెస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మాజీ ఎంపీపీ తోట నారాయణ,సింగిరెడ్డి నారాయణరెడ్డి,బొల్లె వినోద్,నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోగల 83మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్, సీయం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ సభ్యులు ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం యువనాయకుడు సాయిని గంగారెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన నాయకులు సుదవేని రాజాగౌడ్, సుదవేని మల్లేశంగౌడ్, వేములవాడ చిన్నగంగారాం, కుంట చిన్నగంగారాంలు ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాధ్యక్షులు ఏనుగు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, నాయకులు ఒడ్డె రాంరెడ్డి, జిల్లా రమేష్, చెటిపెల్లి రాజేశ్వర్‌కుమార్, దశరథం, కృష్ణారెడ్డి, లక్ష్మీనర్సయ్య, నవీన్‌రెడ్డి, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దిబుద్ధి సహిత గణపతి కళ్యాణం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్యవైశ ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద సిద్ధిబుద్ధి సహిత గణపతి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, మహిళలకే సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీఎస్ సభ్యత్వ నమోదు

మేడిపల్లి, ప్రభాతవార్త

మేడిపల్లి మండలంలో టీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో టీపీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పలు పాఠశాలల్లో నిర్వహించారు. మండలంలోని ప్రతి పాఠశాలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకొని సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏలను వెంటనే ప్రకటించాలని కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, జీఓ. 317పై ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉప సంఘానుకు వచ్చిన అన్ని రకాల అప్పీళ్లను సత్వరమే పరిష్కరించాలన్నారు. కస్తూర్బా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఏకీకృత సర్వీస్ రూల్ ద్వారా డైట్ లెక్చరర్స్ ఎంఈఓ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ప్రమోషన్లను ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న 10వేల పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరి చేస్తూ బీఈడీ అర్హత ఉన్న ఎస్‌జీటీలకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు మల్హారావు, సంఘ నాయకులు గద్దం మైపాల్‌రెడ్డి, జిల్లా బాధ్యులు కొల్లూరి రాజేందర్, గుగ్గిళ్ల చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

వెల్గటూర్, ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండలానికి చెందిన 45,05,220 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి 45 చెక్కులను ఎండపల్లి మండలానికి చెందిన 31,03,596 లక్షల రూపాయల 31 చెక్కులను అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ బుధవారం వెల్గటూర్ ఎంపిడివో కార్యాలయంలో ఆవరణలో పంపిణీ చేశారు. అనంతరం ముక్కట్రావుపేట గ్రామానికి చెందిన ఎల్లంపల్లి ప్రాజెక్ట భూ నిర్వాసితులకు సంబంధించి ప్రభుత్వం నుండి మంజూరు అయిన ముంపు పరిహార చెక్కులను ఆర్డీవోతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కులను అందుకున్న ప్రతి లబ్దిదా రులకు శుభాకాంక్షలు తెలుపుతు న్నామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట భూనిర్వాసితులైన ముక్కట్రావుపేట గ్రామానికి చెందిన 24 మంది కుటుంబాలకు 52 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు అయిన పరిహారం చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పరిహారం అందని వారికి త్వరలోనే అందిస్తామని అన్నారు. చెగ్యాం గ్రామానికి చెందిన 126 భూ నిర్వాసితుల కుటుంబాలకు చెందిన 18 కోట్ల రూపాయలను కూడా మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి డబ్బులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మదుసూదన్, స్థానిక తహశీల్దార్ ఆర్.శేఖర్, ఎంపిడివో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, గుండాటి జితేంధర్‌రెడ్డి, మెరుగు మురళి, గుండాటి సందీప్‌రెడ్డి, గోళ్ల తిరుపతి, గంధ్ర శ్రీకాంత్‌రావు, మెరుగు నరేష్, బందెల ఉదయ్, పూదరి రమేష్, రంగు తిరుపతి, గుమ్మల వెంకటేష్, మూగల శ్రీనివాస్, పోలోజు శ్రీనివాస్, జూపాక ప్రవీణ్, గుమ్ముల అజయ్ ఉన్నారు.



## గణేష్ మండపాలను సందర్శించిన డిఎస్పీ

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని పలు గణేష్ మండపాలను జగిత్యాల జిల్లా డిఎస్పీ రఘుచందర్ బుధవారం సందర్శించి గణేష్ భక్త మండల సభ్యులకు పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల వద్ద భక్తి పాటలు మాత్రమే పెట్టాలని, మండపాల వద్ద రాత్రి వేళలో ఇద్దరూ లేక ముగ్గురు నిద్రించాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం గోదావరి నది తీరాన్ని సందర్శించి గణనాథులను నిమజ్జనం చేసి ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంట స్థానిక సిఐ రాంనర్సింహారెడ్డి సిబ్బంది ఉన్నారు.

# షెడ్డు తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందిపై ఫిర్యాదు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం చల్‌గల్ నందు గల షెడ్డును

ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇంటి ముందు ఏర్పరచుకున్న రేకుల షెడ్డు తొలగించారని చల్‌గల్ గ్రామానికి చెందిన ఆకుల భాగ్య కటకం దయాకర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తీరుపై ఆవేదన అసహనం వ్యక్తపరిచారు. తమ ఆధీనంలో ఉన్న షెడ్డును సోమవారం రాత్రి అక్రమంగా తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. జీపి సెక్రటరీ శ్రీనివాస్, కారోబార్ అబ్దుల్లా మరో ముగ్గురు కలిసి తమ భూమిలోకి వచ్చి షెడ్డు కూల్చడంతో తమకు 1.50 లక్షలు నష్టపోయామని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది తన ఇష్టానుసారం వ్యవహరించాలని ఆ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు గ్రామ పంచాయతీ అధికారి నుండి ముందస్తు సమాచారం అందించడం జరిగిందని షెడ్డును తొలగించడానికి నిరాకరించడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించడం జరిగిందని తెలియజేశారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్బంగా 5వ రోజు దుర్వర్చన


జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శ్రీలక్ష్మి గణేష్ మందిరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. స్వామివారికి ప్రత్యేకంగా దుర్వర్చన అలకరించారు. ఇందులో భాగంగా ఉదయం భజనలు, హారతి మద్యాహ్నం భోజనం రాత్రి అల్పాహారం దీక్షా స్వాములకు ఏర్పాటు చేశారని, స్వామివారిని ప్రత్యేక గరికతో అలంకరించారని, బ్రహ్మశ్రీ విషుశర్మ నవరాత్రి ఉత్సవాల ప్రాశస్త్యాన్ని వివరించారు.

## పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస వ్యవసాయ పరిశోధన కేంద్రంలో బుధవారం పుట్టగొడుగుల పెంపకంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టగొడుగుల్లో ఉండే రకాలు సాగు చేయడానికి అనువైన కాలం సాగులో పద్ధతుల పుట్టగొడుగుల పెంపకంతో పొందే దిగుబడి గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో లాభాలు గడించడం ముఖ్యమన్నారు. పుట్టగొడుగులు పెంపకంతో రైతులు లాభార్జన ఎక్కువ ఉంటుందని తెలియజేశారు. స్థానిక రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో అన్న సంతార్పణ

**- హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల అన్న ప్రసాదాలు గణనాథునికి నైవేద్యంగా సమర్పించి ప్రజలందరికీ అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి హాజరై అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, క్యాషియర్, మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, క్యాషియర్, సంఘం సభ్యులు, నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను తనిఖీ చేసిన ఎస్సై కుమారస్వామి

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాలలోని వినాయక మండపాలను బీర్‌పూర్ మండల ఎస్సై కుమారస్వామి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలను పరిశీలించి వినాయక నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. వినాయక మండపాల వద్ద రాత్రి పూట కనీసం ఇద్దరి నుండి నలుగురు వ్యక్తులు పడుకోవాలని ఎలక్ట్రిక్ విద్యుత్ అగ్నికి సంబంధించిన తగు సూచనలు జాగ్రత్తలు వివరించారు. పద్మశాలి కమ్యూనిటీ సంఘ వినాయకుని దర్శించుకొని మండపం వద్ద సంఘ సభ్యుల వివరాలు చాలా బాగా చేశారని నిమజ్జనంకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండపం వద్ద ఏర్పాట్లు బాగున్నాయని అభినందించారు. ఎస్సై వెంట కానిస్టేబుల్ వెంకటేష్, సిబ్బంది ఉన్నారు.

# ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడా పోటీలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడా పోటీలను అధ్యాపకులు బాను, స్వర్ణరాణిలు బుధవారం నిర్వహించారు. విజేతలయిన క్రీడాకారులకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్స హన్మాండ్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ బహుమతులు సమకూర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదుగాలని ఆకాంక్షించారు. ఓడినా గెలుపొందిన ఓటమే గెలుపుకు నాందిగా భావించి ముందుకు వెళ్లాలని సూచించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## న్యాయవాది మరణం తీరని లోటు

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



మెట్‌పల్లి న్యాయవాది భత్తుల దీక్షిత్ గారు మరణం తీరని లోటు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మెట్పల్లి న్యాయవాదుల సంఘం సభ్యుడు బత్తుల దీక్షిత్ గారి అకాల మరణం పట్ల అరోజు మెట్టుపల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి విధులను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి గారు మాట్లాడుతూ న్యాయవాది భత్తుల దీక్షిత్ గారు మరణించడం చాలా బాధాకరమని న్యాయవాదుల సంఘం పక్షాన దీక్షిత్ గారి కటుంబానికి అండగా ఉంటామని మరియు బార్ కౌన్సిల్ తరుపున అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ నిధుల నుంచి డెత్ బెనిఫిట్ ఫండ్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా వెంకటేశ్వర్లు, వెంకటనరసయ్య, బర్ల లక్ష్మణ్, హఫీజ్, కే.శ్రీనివాస్, యాదగిరి, వజ్జల శ్రీనివాస్, భుమేశ్వర్, వెంకటస్వామి, మధుసూదన్, రాజశేఖర్, భానుమూర్తి, నరసయ్య, జగన్, నర్సాగౌడ్, లక్ష్మణ్, కిషోర్, ప్రశాంత్, మహేష్, భూషణ్, వెంకటేష్, శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



మండలంలోని చౌలమద్ది, కొండ్రికర్ల గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ, పశు వైద్య కళాశాల కోరుట్ల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి ఉచిత పశువైద్య శిబిరాన్ని డాక్టర్ బి. నరేష్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రారంభించగా.. గొర్రెలకు, మేకలకు ఉచితంగా పారుడు రోగం నివారణ టీకాలు, గేదెలు, ఆవుల్లో చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి, అనారోగ్యంగా ఉన్న పశువులకి చికిత్స అందించడం జరిగిందని మండల పశువైద్య అధికారి డాక్టర్ మనీషా పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ 4 నెలలు పై బడిన అన్ని గొర్రెలు, మేకలకు పిపిఆర్ టీకాలు వేయించాలని, అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణ గురించి డాక్టర్ అశోక్, పశువైద్య కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ అంబిక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా॥ పరశురాం, డా॥ సురేష్, డా॥ ప్రియాంక, విద్యార్థులకు వివిధ వ్యాధులు, వాటి నివారణ, చికిత్సల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయకునికి స్వర్ణపుష్పాభిషేకం

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తేనె అభిషేకము, సువర్ణ పుష్పాభిషేకం, వినాయకుడికి ఇష్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, చాడ చందు, పుల్లూరి జగదీశ్వర్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, ఎలగందుల అజయ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి గోపి, దొంతుల సంతోష్ పాల్గొన్నారు.

## విద్యార్థులపట్ల శ్రద్ధ వహించాలి

**- ఎమ్మెల్యే సంజయ్**

మెట్‌పల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



గురుకుల పాఠశాలలో ప్రతి విద్యార్థి పట్ల అధ్యపకులు శ్రద్ధ వహించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలకు విద్యార్థులు హాజరు వివరాలు తెలుసుకొని, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధ్యాపకులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం అయినందున పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థికి పాము కాటు

**- కరీంనగర్‌కు తరలింపు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పట్టణంలోని శాస్త్రి నగర్‌లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువున్న విద్యార్థి యశ్వంత్ బుధవారం పాము కాటుకు గురయ్యాడు. మధ్యాహ్నం యశ్వంత్ పాఠశాల ఆవరణలో ఆరు బయట మూత్ర విసర్జనకని వెళ్లగా పాము కాటు వేసింది. తోటి విద్యార్థులు వెంటనే ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించడంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం విద్యార్థిని కరీంనగర్‌కు తరలించారు. పాఠశాల ఆవరణలో చుట్టూ పరిశుభ్రంగా లేకపోవడంతో, పిచ్చి మొక్కలతో నిండి ఉండటంతో ప్రమాదం జరిగిందని తోటి విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల ఆవరణలో పిచ్చి చెట్లు లేకుండా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## వ్యవసాయాధికారికి రైతుల సన్మానం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో రుణమాఫీ సర్వే కోసం వచ్చిన మండల వ్యవసాయాధికారి దీపిక, ఏఈఓ భూమేశ్వర్‌లను గ్రామ రైతులు బుధవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రేషన్ కార్డులేని వారికి రుణమాఫీ వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు శ్రీనివాస్, రైతులు భూమారెడ్డి, జీవన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, బాలరాజ్, అంజయ్య, రాజారెడ్డి, తిరుపతి, ప్రసాద్, గంగారెడ్డి, నర్సారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిన్న రాజం, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల దీక్షిత్ మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కోమిరెడ్డి జ్యోతక్క

మెటుపల్లి అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :



తమ కుటుంబానికి అత్యంత ఆప్తులు సన్నిహితుడైన న్యాయవాది బత్తుల దీక్షిత్ మృతి తమను తీవ్రంగా కలచి వేసిందని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోమిరెడ్డి జ్యోతక్క ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న బత్తుల దీక్షిత్ కుటుంబానితో తమకు సుదీర్ఘకాలంగా అత్యంత అనుబంధం ఉన్నదని, రాజకీయ సహచరుడిగా తన వెన్నంటి నడిచిన బత్తుల దీక్షిత్ మరణం తమకు వ్యక్తిగతంగా జీర్ణించుకోలేనిదని, చిన్న వయసులోనే ఆకాలమరణం చెందిన బత్తుల దీక్షిత్ మరణంపై సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త వ్యాసరచన పోటీలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

శ్రీసత్యసాయి సేవా సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన వ్యాసరచన పోటీలలో భాగంగా బుధవారం శ్రీ సత్యసాయి సేవా సమితి,జగిత్యాల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు,కళాశాలలో ఇచ్చుట క్షమించుట,డబ్బు వస్తుంది పోతుంది కానీ నిజాయితీ వస్తుంది,విస్తరిస్తుంది అనే అంశాలపైన ఇట్టి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. మొదటి 3 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మండల జిల్లాస్థాయిలో బహుమతి ప్రదానం ఉంటుంది.అలాగే రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థికి పుట్టపర్తిలో గోల్డ్ మెడల్ ప్రధానం చేయడం జరుగుతుంది.అలాగే పర్యవరణ పరిరక్షణలో భాగంగా పోటీలో పాల్గొన్న విద్యార్థులకు 200 మొక్కలను వారింట్లో నాటడానికి అందించడం జరిగింది.సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మినారాయణ,గుండ రాజశేఖర్,ఠాకూర్ నారాయణసింగ్, పాల్గొన్నారు.



# మద్యం షాపులో వ్యర్థాలతో కూడిన బీరుసీసాలో మద్యం

- కంగుతిన్న మందు బాబులు
- ఫోన్ చేసిన పట్టించుకోని ఆప్కారి శాఖ అధికారులు
- బార్ అండ్ రెస్టారెంట్లను తలపిస్తున్న పర్మిట్ రూములు
- మా'మూల్లు' మత్తు వీడని ఆప్కారి శాఖ అధికారులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

చల్లగా ఓ బీరు తాగి సేద తీరుదామనుకున్న మండలం సారంపల్లి గ్రామంలోని వైన్స్ లో మద్యం సేవించేందుకు రామన్నపల్లె, బద్దెనపల్లి గ్రామానికి చెందిన నలుగురు మిత్రులు కలిసి మద్యం సేవించేందుకు షాపులో నాలుగు కింగ్ ఫిషర్ స్ట్రాంగ బీర్లను కొనుగోలు చేశారు. తీరా బీరు మూత తీసి గ్లాసులో పోయగానేచెత్తా చెదారంతో కనిపించడంతో కంగు తిన్నారు. ఇది తాగితే మా ప్రానాలకు ఏదైనా హానీ జరిగితే ఎవరు బాధ్యులని వైన్స్ నిర్వాహకులను ప్రశ్నించారు. మేము చేసేది ఏమీ లేదు ఏదో ఒక బీరులో అలాగే వస్తుందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో సదరు వ్యక్తులు ఈ విషయమై వివరణ కోంస ఆప్కారీ శాఖ సిఐ ముస్తాఫాకు ఫోన్ చేస్తే స్పందించ లేదు. సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిన మద్యం వ్యవస్థపై నియంత్రణ చూపే అధికారులు మా'మూల్లు' మత్తులో నుంచి తేరుకోవాలని ప్రజలు కోరుతున్నారు సుమారు రెండు గంటల పాటు బాధితులు ఆప్కారి అధికారులకు ఫోన్ చేయగా, హెడ్ కానిస్టేబుల్ మురళీ, నరేందర్ మద్యాన్ని పరిశీలించి, టెస్ట్‌ల నిమిత్తం ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలపై పునరావృతం కాకుండా చూడాలని మందు బాబులు కోరుతున్నారు. అలాగే వైన్స్ పక్కనే ఉన్న పర్మిట్ రూమ్‌లు నిబంధనలకు విరుద్ధంగా ఓ బార్ అండ్ రెస్టారెంట్ తలపిస్తున్నట్లుగా మాంసాహారాలు వండి మందు బాబులకు టేబుల్లపై సపరియాలు చేస్తున్న ఆప్కారి శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న తంగళ్ళపల్లి మండలంలోని అన్ని పర్మిట్ రూమ్‌లపై నిఘా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



మందు బాబులకు బీరులో వ్యర్థాలు రావడంతో ఒక్కసారిగా కంగు తిన్నాడు. తంగళ్ళపల్లి

# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఈఓ

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున మండల స్థాయి బాలికల పాఠశాలలో క్రీడలు కోకో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కవిత, జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలపల్లి లక్ష్మణ్‌లు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెంపొందించుతాయని, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జోనల్ స్థాయికి ఎంపికై జూలపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి ఏ. మహేందర్, పీఈటీల సంఘం జిల్లా కార్యదర్శి దాసరి రమేష్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఏ. సురేష్, సిహెచ్ శ్రీనివాస్, ఆమని, నాగరాజు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## చదివిన పాఠశాలకు సిలిండర్లు అందించిన రాఘవేంద్ర

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రానికి కేశెట్టి రాఘవేంద్ర జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. వ్యాపార రంగంలో అడుగుపెట్టి రాఘవేంద్ర ఫర్టిలైజర్ భారత్ గ్యస్ ఏజెన్సీని నిర్వహిస్తూ కేశెట్టి వైకుంఠం వజ్రమ్మల జ్ఞాపకార్థం బుధవారం ఎలిగేడు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల మధ్యాహ్నభోజనం వంట చేయడం కోసం సిలిండర్లు పొయ్యిలను అందించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదివిన నేను పాఠశాలకు ఏదో ఒకి చేయాలనే ఆలోచనతో సిలిండర్లను అందించిన్లు ఇంతమంది గురువుల విద్యార్థుల నడుమ సిలిండర్లను అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం గంద్ర దేవేందర్‌రావు, జ్ఞానేశ్వర్, ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్, కవ్వంపెల్లి నారాయణ, భారత్, గ్యాస్ సిబ్బంది సదానందం, అంజిబాబు, నరేష్‌లు పాల్గొన్నారు.

## లింగంపేటలో కుంకుమ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో వినాయక మండపం వద్ద బుధవారం కుంకుమ పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అల్లాడి ప్రేమల, అలాడి శేఖర్ స్మారకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్‌లు చేయవద్దు

**- ఎల్లారెడ్డిపేట సిఐ బి.శ్రీనివాస్**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ప్రజలెవరూ మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌లు చేయడం, ఫార్వర్డ్ చేయడం లాంటివి చేయవద్దని ఎల్లారెడ్డిపేట సిఐ బి. శ్రీనివాస్ సూచించారు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే ఫార్వర్డ్ చేసిన, పోస్ట్‌చేసిన వారితోపాటు గ్రూప్ అడ్మిన్‌లపై చట్టరిత్యా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఎలాంటి ఉద్వేగాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రత సంరక్షణకు పోలీసు శాఖ సహకరించాలని తెలిపారు. పండుగల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్‌మీడియాలో పోస్ట్‌లు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డిడి క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



విఘ్నాలు తొలగించే గణనాథుని నవరాత్రుత్సవాల్లో భాగంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని డిడి క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, బుధవారం రోజున కుంకుమ పూజ కార్యక్రమాలు చేపట్టి మహా అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి క్లబ్ సభ్యులు, మహిళలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు, సభ్యులు పాల్గొన్నారు.




## విద్యార్థులు న్యూనతా భావాన్ని వీడాలి

**- ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



విద్యార్థులు న్యూనతా భావాన్ని విడనాడాలని ప్రముఖ సైకాటజిస్ట్ పున్నం చందర్ అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజిలో చేజింగ్ ది నారేటివవ్ అన్ సూసైడ్స్ అనే అంశంపై ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ అవగాహన కార్యక్రమంల నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతూ సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయిలతో పంచుకోవాలని అన్నారు. సరైన సలహా మార్గనిర్దేశం మానసిక స్థైర్యాన్ని పెంపోందిస్తుందని తెలిపారు. చదువు పరిక్షల పట్ల ఏర్పడ్డ అందోళనలు విద్యార్థుల్లో కుంగుబాటుకు కారణమౌవుతుందని అన్నారు. యెగ క్రీడల విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి నుండి దూరం చేస్తాయని తెలిపారు. ఏటువంటి మానసిక ఇబ్బంది ఏర్పడ్డ మాస్వచ్ఛంద సంస్థ ద్వారా కౌన్సిలింగ్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, ప్రిన్సిపల్ వనజ, మడుపు నవీన్ రెడ్డి, సునీత, మురళి, సీతరాము, సునిత, ప్రవిణ్, శ్రీనివాస్, గంగరరాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఎదుట మాలమహానాడు నాయకుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీలో జరిగే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ ఎంపీ పిలుపు మేరకు జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు మద్దతుగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం మాలమహానాడు నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాల మహానాడు ఆఫ్ ఇండియా గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు అధ్యక్షతన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కులాలకు వర్గీకరణ చేయుటకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాష్ట్రాలలోని మెజార్టీ దళితులు, గిరిజనులు, పార్లమెంట్ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఎస్పీ వర్గీకరణపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని దేశంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు నిద్రపోమని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె కిషోర్, రాగుల మహేందర్, పిట్ల రఘు, రాజశేఖర్, రాకేష్, రాంచంద్రం, దాసరి స్వామి, సాగర్, రాజలింగం, లక్ష్మణ్, సతీష్, రాకేష్, పరమేష్, అర్జున్, దోసల శ్రీకాంత్, బొమ్మడి రాజశేఖర్, ఎడబోయిన రవి, ప్రభాకర్, భరత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పంట పొలాలను జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్) శాస్త్రవేత మరియు కో-ఆర్డీనేటర్ డాక్టర్ కె. మదన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయాధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు పంటలు ముంపుకు గురికావడం, పంటలు తెగుళ్ల బారిన పడే అవకాశమున్నందున వారు పంట పొలాలను పరిశీలించారు. పంటలలో తలెత్తే సమస్యలు, చీడ పీడలు, తెగుళ్ల బారి నుండి పంటలు కాపాడుకునేందుకు సస్యరక్షణ చర్యలు కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో వరి పంట పిలక దశ నుండి చిరుపొట్ట దశలో ఉందన్నారు. అధిక వర్షాల మూలంగా నీటి ముంపుకు గురికావడం, జింక్ ధాతు లోపం ఏర్పడటం మరియు బాక్టీరియా ఎండాకు తెగులు సోకే అవకాశమున్నట్లు వివరించారు. అందుకు నివారణగా ముందుగా పొలం నుంచి మురుగు నీరు భయటకు పోయే విధంగా నీటిని కాల్వలుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గే వరకు ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని వాయిదా వేసుకోవాలన్నారు. వరిలో జింక్ ధాతు లోపం గమనించినట్లయితే నివారణకు వర్షాలు తగ్గిన అనంతరం 2 గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎండాకు తెగులు, దుబ్బుకట్టే దశ నుండి చిరుపొట్ట దశలో తెగుళ్ళ, పంట పూత దశలో ఉన్నప్పుడు తెగులు ఆశించినప్పుడు తీసుకోవల్సిన రసాయనాలను క్లుప్తంగా వివరించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణాధికారి ముకుందకుమార్ రైతులు మల్లారెడ్డి, సురేందర్, బాల్‌రెడ్డి, రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం బలవంతపూర్ లో ఇటీవల భారీ వర్షాలతో పాటు అంతకు ముందు రోడ్డు నిర్మాణ పనులు అసంతృప్తిగా కొనసాగడం వల్ల ఏర్పడ్డ నీటి గుంటలు, రోడ్డు పై రాకపోకలు ఇబ్బందుల పై స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సత్యం బుధవారం బలవంతపూర్ గ్రామాన్ని సందర్శించి రోడ్డు వెంబడి వద్ద గుంతలను, అసంపూర్ణ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి ఆర్ అండ్ బి తో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి వారంలోగా వెంటనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, నక్కా అనిల్, వంశీ, నరసింహ రెడ్డి, వెలమ కృష్ణారెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత బిపి, షుగర్ పరీక్షలు




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని షిక్కు వాడలోని సుమారు 200 మంది నిరుపేద కూలీలకు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, జోనల్ చైర్మన్ కె.రాజేందర్, మీల్స్ ఆన్ వీల్స్ కో ఆర్డినేటర్ బంక రామస్వామి, గుండా వీరేశం తదితరులున్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమీక్ష సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించారు

**కుల గణన సాధన సమితి కన్వీనర్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులతో సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారని బుధవారం కులగణన సాధన సమితి కన్వీనర్ మార్త రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు, జీతభత్యాల సంబంధించిన పిఆర్సీలు, కార్మికులకు రావల్సిన బకాయిలను కార్మిక సంఘాలను పునరుద్ధరించకుండా ఆర్టీసీ ఎండి చెప్పిన మేరకే నడుచుకుంటూ, కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. గత ఎలక్షన్‌లకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆర్టీసీకి సంబంధించిన పలు అంశములను చేర్చుతూ ప్రభుత్వంలో విలీనం చేస్తానని కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తానని చెప్పి నేటికి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచిన కూడా చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై 9సంవత్సరాల గడిచిన తర్వాత ప్రజలు నిరాశపడితే నేడు ఈ ప్రభుత్వంపై 9నెలలకే నిరాశ, నిస్పృహలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విధానాలు కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్‌లలో తగిన మూల్యం చెల్లించుకోవల్సివస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మిక, ప్రజాసంఘాల నాయకులు మోతె సతీష్, నందగిరి సత్యం, రావుల రఘుపతి, నర్సయ్య, సర్దార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బురద నుండి బువ్వ తీసే అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేస్తాం
## కాంగ్రెస్‌పార్టీలో చేరిన పిఎసిఎస్ వైస్ చైర్మన్
## ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**భీమారం,ప్రభాతవార్త :** రైతన్నకు అండగా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తోడు ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్స్‌లో మేడిపల్లి,భీమారం మండలం పరిధిలోని 83 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం భీమారం మన్నెగూడెం ఒడ్డెర కాలనీ వద్ద గ్రామంలో సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన బస్సు షెల్టర్‌ను,సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు.అనంతరం వల్లంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గోపిడి మైపాల్‌రెడ్డి,వల్లంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధవేని రాజాగౌడ్,మాజీ సర్పంచులు ఉపసర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి పావలా పావలా అలా నాలుగుసార్లు చేశారని,దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.కొంతమంది రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని,అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని,10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రేషన్‌కార్డులు ఇవ్వలేదని అందుకే చాలా మందికి రుణమాఫీ కాలేదని, ఆధార్‌కార్డులో, రేషన్‌కార్డులో,బ్యాంకర్లు తప్పిదం వల్ల కొన్ని సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాలేదని వారికోసం వ్యవసాయ అధికారులు రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.మహిళలకు అన్ని రకాల సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రజలు,రైతులు బిజెపి,బిఆర్ఎస్ మాయ మాటలు నమ్మవద్దని,వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు పోతామన్నారు.

# నేత పరిశ్రమకు మద్దతు కొనసాగించాలి

**- తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన ఏబిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్**
**- సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం**



**కమలాపూర్, ప్రభాత వార్త:** నేత పరిశ్రమకు మద్దతు కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన ఏబిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ కోరారు. చేనేత కార్మికులను ఆదుకున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు చేనేత వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. కమలాపూర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వైద్యనాథ్ రాజగోపాల్ ప్రభుత్వం చేనేత కార్మికులకు మరింత సాయం అందించాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేనేత కార్మికుల రుణమాఫీ, నేత కార్మికుల త్రిఫ్ట్ సహాయ చెక్కుల పంపిణీ, హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ క్యాంపస్ కు శ్రీకారం చుట్టిన శుభ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత ప్యాకేజీ యూనిట్ ఆవరణలో బుధవారం చేనేత కార్మికులు సంబరాలు చేపట్టారు. అందులో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి, ఔళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు జై మార్కండేయ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వాలు పద్మశాలి కులస్థులను, చేనేత రంగాన్ని చిన్న చూపు చూసి ఇన్నేళ్ళు పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి సర్కార్ పద్మశాలీల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను కళాకారులుగా గుర్తించి ప్రత్యేక నిధులతో పింఛన్‌మంజూరు చేయాలని, మరిన్ని సంక్షేమ పథకాలతో చేనేత రంగాన్ని ఆదుకోవాలని అన్నారు. కార్మికులు అతి తక్కువ కూలీకి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం ఆలోచన చేసి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీని చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్, వెంగళ వేణుగోపాల్, తుమ్మ శోభన్ బాబు, నల్ల సత్యం, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, కోశాధికారి సంతోష్ రాజ్, వెంగళ బాలకృష్ణ, కేడీసిసి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, కమలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు బొప్ప శివ శంకర్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు దాసి శంకరయ్య, చేనేత సంఘం మేనేజర్ సామల దామోదర్, మెండు రమేష్, ఆడేపు విజయ, పులికంటి ప్రభాకర్, చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్, కోట పున్నం చందర్, గంగుల రాజేందర్, పద్మశాలి కులస్థులు పాల్గొన్నారు.

# సిఎం పిఎ, సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం పి మాణిక్ రాజ్ కన్నన్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ వేర్వేరుగా కలిశారు. హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం సిఎం పి మాణిక్ రాజ్ కన్నన్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిసి రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ విషయంలో అన్ని విధాల సహకరించాలని కోరగా, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సింగరేణి భవన్‌లో సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. రామగుండంలో హైడల్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు తొలి అడుగు ప్రారంభమవుతుందని, సింగరేణి సంస్థ తరుపున పూర్తి సహకారాన్ని అందజేయాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.





# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన వెలిచాల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** వినాయక నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ పట్టణంలోని పలు వినాయక మండపాలను వెలిచాల రాజేందర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వావిలాలపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతి నగర్, భగత్‌నగర్, సాయినగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఆయచోట్ల మండపాల నిర్వాహకులు నాయకులు ఘనంగా సన్మానించారు. నాయకులు మండపాల నిర్వాహకులు, ప్రజలు వెలిచాల రాజేందర్ రావుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ.. వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడినీ వేడుకున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్‌లో వినాయక నవరాత్రి ఉత్స వాలు వైభవంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్, 41 డివిజన్ కార్పొరేటర్ భూమ గౌడ్, 30 డివిజన్ కార్పొరేటర్ నేతి కుంట యాదయ్య, కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గంట శ్రీనివాస్, వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన కేంద్రాలను పరిశీలించిన సీపీ



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రానున్న గణేష్ నిమ్మజ్జన కార్యక్రమం సందర్భంగా కరీంనగర్‌లోని నిమజ్జన కేంద్రాలైన చింతకుంట కెనాల్, కొత్తపల్లి చెరువులను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆయా డివిజన్‌ల ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. అంతేకాకుండా నిమజ్జనం నాడు గణేష్ విగ్రహాల ఊరేగింపు నిర్వహించే రూట్‌లను కూడా స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా గీతాభవన్ చౌరస్తా, రాంనగర్, పద్మనగర్ మీదుగా చింతకుంట, తిరిగి కోర్టు, ఎస్ఆర్ఆర్ కళాశాల, రేకుర్తి మీదుగా కొత్తపల్లి చెరువు వరకు గల రూట్‌లను సందర్శించారు. దీనిలో భాగంగా పలు ప్రాంతాలను గణేష్ మండపాలను సందర్శించారు. హిందూపూర్ కాలనీ వినాయక మండపం, గాంధీ రోడ్, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, పాత శివాలయం, నెంబర్ వన్ వినాయక మండపం, కమాన్ చౌరస్తాలతో పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, టౌన్ ఏసీపీ, రూరల్ ఏసీపీ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఇతర పోలీస్ స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లకు నిమజ్జనం రోజున తీసుకునే చర్యలు, విధులు గురించి పలు సూచనలు చేశారు. ఇతర శాఖల సహకారంతో నిమజ్జన కేంద్రాల వద్ద చేసే ఏర్పాట్లు, బందోబస్తు గూర్చి ఆయా డివిజన్‌ల ఏసీపీలతో చర్చించి వారికి పలు సూచనలు చేసారు. నిమజ్జనం నాడు సామాన్య ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాలసిన చర్యలపై ట్రాఫిక్ పోలీసులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటుగా ఏసీపీలు శ్రీనివాస్(ఎస్‌బి), నరేందర్(టౌన్), వెంకటరమణ(రూరల్), ఇన్‌స్పెక్టర్లు సృజన్ రెడ్డి(ఎస్‌బీ), శ్రీనివాస్(ఎస్‌బి), సరిలాల్(వన్ టౌన్), విజయ్ కుమార్(టూ టౌన్), జాన్ రెడ్డి(త్రీ టౌన్), ప్రదీప్ కుమార్, కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు పారమిత విద్యార్థిని ఎంపిక



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** 13 నుండి 15వ తేదీ వరకు తెలంగాణ ఖో-ఖోఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మౌలాలీ, హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్స్‌లో జరగనున్న 34వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్-14(బాలికల) ఖో-ఖో ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వి.శ్రీహిత ఎంపికయ్యారని పాఠశాల ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా సబ్ జూనియర్ ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శ్రీహిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినినీ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, రాజబాపు, మహేష్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలాల మద్దతు కోరిన నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(సైన్స్), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మానకొండూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బుధవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ , మెదక్ పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి సందర్శించి పలువురు అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే శాసనమండలి ఎన్నికలలో వారి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఘన విజయం సాధించే దిశగా చేయుతనందించాలని కోరారు. విద్యావ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వాడిగా, ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షునిగా అనుభవం కలిగి, ఎన్నో సేవలను అందించి, నేడు పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి పోటీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. మీరందరూ నా యొక్క అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తుత్తి వినతి పత్రాలతో మభ్య పెట్టాడం ఆపాలి

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిఅల్ల చేనేత కార్మికుల సంక్షేమం గురించి అసలు నీ విజన్ ఏంటి, నీ ప్రణాళిక ఏంటి, అసలు నువ్వు తీసుకున్న చర్యలు ఏమిటి, ఉత్తుత్తి వినతి పత్రాలతో ఇంకా ఎన్ని రోజులు మభ్యపెడతారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో వెలిచాల రాజేందర్ రావు విలేకరులతో మాట్లాడుతూ.. బండి సంజయ్ 10 కోట్లతో హైదరాబాద్ నుంచి సిరిసిల్లలో మరో నిఫ్ట్ ఎక్స్ టెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయించే దమ్ముందా అని సవాల్ విసిరారు. సిరిసిల్ల చేనేత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఏదో ఉత్తుత్తి వినతి పత్రాలు ఇచ్చుకుంటూ మభ్యపెట్టెడు బంద్ చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నదని, రైతులకు రుణమాఫీ చేసినట్లే చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన మహనీయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.



**కరీంనగర్ వార్త**

## నిమజ్జనానికి ఆటంకాలు కలుగకుండా చర్యలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మెటుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని వట్టివాగు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి.సత్యప్రసాద్ బుధవారం జిల్లా ఎస్సీ అశోక్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం రోజున రెండు క్రేన్లు ఒక చైన్ మిషన్ ఏర్పాటు చేసి మూడు పాయింట్లు పెట్టాలని వట్టి వాగు చుట్టూ బారికేడ్లు, లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నిమజ్జన ప్రదేశంలో గజ ఈతగాళ్లను, హెల్పర్‌లను ప్రత్యేక టీషర్టులు వేసి అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ టీ.మోహన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ చిరంజీవి, డిఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఏఈ తిరుపతి, ముజీబ్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ వీసీల నియామకం జరిగేది ఇంకెప్పుడు?

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బుధవారం ఏఐఎస్ఎఫ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీల నియామకం చేయడంలో ప్రభుత్వ ఆలస్యం ఎందుకని, వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీల్లో రోజురోజుకు విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నయాని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ తనవద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేయకుండా విద్యారంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. వెంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు బీసీల నియామకాలను త్వరగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారాపు వెంకటేష్, మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, శ్రావణ్ పాల్గొన్నారు.

## మీసా బీరయ్య మృతి పట్ల బండి సంజయ్ సంతాపం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కురుమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా బీరయ్య అకాల మరణం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కురుమ సంఘ బాధ్యతలు నిర్వహించి, ఆ వర్గ శ్రేయస్సు అభివృద్ధి కోసం మీసా బీరయ్య ఎనలేని కృషి చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. కరీంనగర్ ప్రజాక్షేత్రంలో మీసా బీరయ్య గుర్తింపు పొందిన నేతగా ఎదిగారని, కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పొరేటర్‌గా మీసా బీరయ్య సతీమణి రమాదేవి కార్పొరేటర్ రాణించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మీసా బీరయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ పై సభ్యులకు అవగాహన

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సంఘ సభ్యులకు పరిసరాల పరిశుభ్రత, సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ.... మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి శుక్ర, మంగళ వారాలలో డ్రై డే నిర్వహించి మీ ఇంటితో పాటు చుట్టు పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలని అన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంక్ ద్వారా అందించే రుణాలతో ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని అన్నారు. కూరగాయాలకు, ఇతర సామాగ్రి తీసుకునేటప్పుడు ప్లాస్టిక్ సంచులను, కవర్లను వాడవద్దని, జ్యూట్ బ్యాగులు, బట్ట సంచిని ఉపయోగించాలని ఆయన అన్నారు. మీతో పాటు ఇంటి చుట్టూ పక్కల వారికి కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ మంజుల, ఆర్పీలు దేవేంద్ర, కె. రజిత, మల్లీశ్వరితో పాటు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను తీర్చాలని ఏఈ కి వినతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని తూర్పు వాడలో విద్యుత్ సరఫరా లో వోల్టేజ్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యల పై బుధవారం మల్యాల ఏఎంసి మాజీ ఉపాధ్యక్షులు ఆసం శివ, స్థానిక విద్యుత్ ఏఈ దయానంద్ కి వినతి పత్రం అందజేశారు. ప్రతిరోజు కనీసం 5 సార్లు విద్యుత్ సరఫరాలో



అంతరాయం కలుగుతుందని, ఈ విషయమై స్థానిక సిబ్బందికి తెలుపుతే సకాలంలో స్పందించడం లేదని, విద్యుత్ లో వోల్టేజ్ వల్ల ఇండ్లలో మోటార్లు, టివి, ఫ్రిడ్జ్‌తో పాటు ఎంతో విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. కాగా లో వోల్టేజ్ సమస్యను గుర్తించి వెంటనే సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మల్యాల విద్యుత్ ఏఈ దయానంద్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగా నవీన్, కొడారి శివ, సనావుల్లా పాల్గొన్నారు.

## తక్కలపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తక్కలపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణీలకు తీసుకోవాల్సిన పోషక పదార్థాంతో పాటు చిన్నారుల కు తీసుకోవాల్సిన పోషక విలువలు కలిగిన పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తక్కలపల్లి టీచర్లు కటకం రజిత, సుజాత, స్వప్న, మమత, బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.



## వీణవంక పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి

వీణవంక, ప్రభాత వార్త:

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక పోలీస్ స్టేషన్ కు బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేశారు. వాటికి గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ



స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి సామాన్య ప్రజలను బెదిరింపులకు గురి చేసినా, ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని సూచించారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలని అన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను, బ్లాక్ హోల్స్ గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణ కై చర్యలు చేపట్టాలని అన్నారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్ఐ తోట తిరుపతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీ అయి రిలీవ్ కానీ టీచర్లను విడుదల చేయాలి

### -- ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ అయి రిలీవ్ కాకుండా యధా స్థానంలో కొనసాగుతున్న టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జమ్మికుంట మండలంలో రాష్ట్ర కార్యదర్శి సాన కిషన్ తో కలిసి సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బదిలీ అయిన టీచర్లను వెంటనే విడుదల చేయాలని, ఆన్‌లైన్ సాంకేతిక తప్పిదాలతో బదిలీ అయిన వారి



తప్పిదాలను సవరించి వారికి న్యాయం చేయాలని, అవకాశం కల్పించాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సర్వీస్ పర్సన్ల నియమాలకు సంబంధించి నిధులు, నిబంధనలు విడుదల చేయాలని, అకాడమిక్ ఇయర్ ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్న దరమిలా వెంటనే స్కూల్ గ్రాంట్ మంజూరు చేయాలని, న్యాయమైన విద్య అందించేందుకు రెగ్యులర్ పర్యవేక్షణ అధికారులను నియామకం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జమ్మికుంట మండలంలో అన్ని పాఠశాలలో సభ్యత్వం నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాన కిషన్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, శెట్టి రాజమౌళి, నేరుపాటి ఆనంద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రజాక్ పాషా, పురుషోత్తం మూర్తి, జిల్లా మండల నాయకులు మేడుదుల నాగరాజు, దేవుని రఘు, సంతోష్, మహేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ కోటి లోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను మహిళా కమీషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి హుజురాబాద్ కు చెందిన రజకులు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, నాగవెల్లి రాజు, సుంకరి రాజేందర్, సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళ భద్రతే షీ టీం లక్ష్యం

### -- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం

### -- షీ టీమ్ అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి

జమ్మికుంట, ప్రభాత వార్త:

మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యమని, మహిళ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారికి అండగా షీ టీమ్ అందు బాటులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కాకతీయ మహిళా జూని



యర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించకూడదని, అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షీ టీం ఎప్పుడు పనిచేస్తూ ఉంటుందని, ఏ సమస్య వచ్చిన స్థానిక పోలీసులకు గానీ షీ టీం అధికారులు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతోకాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని, మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటి నుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, అంతేకాకుండా సెల్‌ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. మీకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ తల్లిదండ్రులకు కానీ మీ గురువులకు లేదా స్థానిక పోలీసులకు షీ టీం సభ్యులకు తెలపాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## గణపతి విగ్రహ ప్రతిష్ట చేసి వస్తుండగా పూజారికి ప్రమాదం

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన పూజారి డింగరి నవ్యానంద్ (29) (నందు అయ్యాగారు) గణపతి నవరాత్రి ప్రతిష్ఠ చేసి చేస్తుండగా మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. స్థానిక వివరాల ప్రకారం.... శనివారం అయ్యాగారు ఎరుకుల గూడెం గ్రామంలో గణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ముగించుకోని రాత్రి సమయంలో ఇంటికి వెళుతూ ఉండగా మార్గ మధ్యలో కుక్కలు వెంటబడి పూజారి ద్విచక్ర వాహనం మధ్యలో ఇరుక్కోవడంతో ఒక్కసారిగా కింద పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయాలై మెదడులో తీవ్ర రక్తస్రావమైంది. చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు ఆపరేషన్ కోసం రూ. 12 నుంచి రూ. 13 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. పేదరికంలో ఉన్న పూజారి బంధువులు ఆపరేషన్ కోసం కొంత ఆర్థిక సాయం చేయగా అంత పెద్ద మొత్తంలో పోగు కాలేదు. దాతలు ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువ పూజారికి ఆర్థిక సాయం చేసి ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. పూజారి డింగరి నవ్యానంద్ కు భార్య, రెండు నెలల కూతురు ఉన్నారు. ఫోన్ పై చేయాల్సిన దాతలు ఫోన్ పే నెం 9908880600 (డింగరి పృథ్వీరాజ్) కి ఆర్థిక సాయం చేసి నిండు ప్రాణాన్ని, అతని కుటుంబాన్ని కాపాడాలని గ్రామస్తులు, తోటి పూజారులు వేడుకుంటున్నారు.



# రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




గణేష్ నవరాత్రుత్స వాల్లో భాగంగా రామగుండం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమంలో సిపి స్వయం పోలీస్ సిబ్బంది, తబితా, ఎండిహెచ్ఎస్ బాలల సంరక్షణ ఆశ్రమం, పిల్లలకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం సిపి మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రు త్స వాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సిపి ప్రారంభించారు. వినాయక ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీసు అధికారులు, సిబ్బంది, పిల్లలు, మహిళలు కోలాట ఆట పాటలతో అందరూ ఆనందోత్స వ నృత్యాలతో కోలహాలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి రమేష్, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, ఎఆర్ ఎసిపి సురేంద్ర, ఎఓ అశోక్ కుమార్, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని సిఐలు, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, సంపత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# దేశానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు

- మీడియాలో ప్రచారం కోసం కాంగ్రెస్ కుట్రలు
- రాహుల్ గాంధీపై తిరగబడుతున్న ప్రజలు
- బహిరంగ లేఖలో బిజెపి నేత సురేష్‌రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రపంచ మీడియాలో ప్రచారం కోసం ఏకంగా దేశ భద్రతను ఉగ్రవాదులకు తాకట్టు పెట్టడం నీటిమాలిన చర్యని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై మండిపడ్డారు. బుధవారం సురేష్ రెడ్డి బహిరంగ లేఖ విడుదల చేశారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, భారత దేశానికి వ్యతిరేకంగా ప్రసంగాలు చేయడం రాహుల్ గాంధీ నీతిమాలిన చర్యలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ తీరుపట్ల ప్రపంచ వ్యాప్తంగా ఎన్ఆర్ఐలు తీవ్రంగా స్పందించినట్లు తెలి పారు. ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసే కుట్ర, టెక్సాస్‌లో చేసి ప్రసంగాలలో, భారత ఆర్థిక వ్యవస్థను తక్కువ చేసి, అవహేళన చేయడం రాహుల్ గాంధీ మానసిక స్థితిని ప్రశ్నార్థకం చేస్తున్నాయని అన్నారు. బలమైన



భారత దేశ వ్యతిరేక భావాలు కలిగిన వార్తాపత్రికలు కూడా భారత ఆర్థిక వ్యవస్థను, దేశంలో తయారీ, మౌళిక సదుపాయాల రంగాలు సాధించిన అపూర్వమైన పురోగతిని ప్రశంసిస్తు న్నాయని సురేష్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. దేశ ప్రతిష్టను పెంచాల్సిన బాధ్యతయు తమైన ప్రతిపక్షన నాయకుడి హోదాలో ఉండి దేశానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయటం మానుకో వాలని హితవు పలికారు. లేని పక్షంలో దేశ ప్రజలు వెలివేసి దేశం నుంచి తరిమికొడుతారని హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరు

- 21 మందిపై కేసులు పెట్టడం సిగ్గు చేటు
- ఎబివిపి రాష్ట్ర నాయకులు అజయ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.




ఎబివిపి కార్యకర్తలపై కేసులు పెట్టి, లాఠీలతో దాడి చేసినంత మాత్రానా విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర నాయకుడు కోడి అజయ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఎబివిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్ మాట్లాడారు. శాతావాహన యూనివర్శిటీకి రెగ్యూలర్ వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలని, సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించగా, విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించలేని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా 21 మంది విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి జైలుకు పంపడం తెలంగాణ విపత్కర పరిస్థితులకు అద్దం పడుతుందని, 15 రోజులోల విసీల నియామకం పూర్తి చేసి మాటిచ్చి తప్పించుకు తిరుగుతున్న రేవర్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయమన్నందుకు విద్యార్థి నాయకుల నెలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఎబివిపి నాయకులకు కేసులు కొత్త కాదని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అంజన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మధు, రంజిత్, రాజశేఖర్ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లోని కోఠి మహిళా యూనివర్శిటీకి చాకలి ఐలమ్మ యూనివర్శిటీ నామకరణం చేయడం, అదేవిధంగా చాకలి ఐలమ్మ మనువరాలు శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రజక సంఘం, బిసి సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం, బిసి సంఘాల నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సెలర్ బుధగడ సంపత్, తాడూరి శ్రీమన్, టి.సుభాష్ రావు, న్యాయవాది దొంకన రవి, సీనియర్ జర్నలిస్ట్ కట్ట నరేంద్ర చారి, దొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, రాచమల్ల సతీష్, గుడికందుల శ్రీనివాస్, గుడికందుల మల్లయ్య, కంది మారయ్య, పనూరి లక్ష్మయ్య, బొడ్డుపల్లి లక్ష్మణ్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ఓసిపి 3లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేనేజర్‌కు వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యాక్టింగ్ మెనేజర్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. తక్షణమే 100 టన్ పార్కింగ్ యార్డ్‌ను వెడల్పు చేసి ఆపరేటర్‌ల ఇబ్బందులను తొలగించాలని, పార్కింగ్ యార్డులో సరైన లైటింగ్ లేదని, వెంటనే ఏర్పాటు చేయాలని, పార్కింగ్ యార్డులో బయో టాయిలెట్ ఏర్పాటు చేయాలని, బ్లోయంను మరమ్మత్తులు చేసి డంపర్ క్లీనింగ్‌కు వినియోగించాలని తదితర సమస్యలపై ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు ప్రసాద్, ఐ రెడ్డి సంపత్ రెడ్డి, లింగమూర్తి, భీముని సత్యనారాయణ, ఆకుల రాజయ్య, చల్ల శ్రీనివాస్, శేషు కుమార్, గజ్జి బోడెలు, సోగాల రవీందర్, లక్ష్మణ రావు, కర్క శ్రీనివాస్, అవినాష్, కల్లూరి రాజయ్య తదితరులున్నారు.

## బిఎంఎస్ నాయకునికి పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఎంఎస్ నాయకుడు సాయవేణ సతీష్‌ను పాత్రికేయులు, స్నేహితులు బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టియుడబ్ల్యూజె నాయకులు, పాత్రికేయులు విలాసాగరపు శ్రీనివాస్, చెల్పూరి రాజశేఖర్, బండారి శ్రీనివాస్, రామినేని రమేష్, గడ్డం రాజు ఉన్నారు.

## నేడు గోదావరిఖనిలో సదరం క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు సదరం క్యాంప్ ఏర్పాటు చేసినట్లు రాముగండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తెలిపారు. రామగుండం నియోజక వర్గ ప్రజల సౌకర్యార్థం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంప్ నిర్వహించాలని ఎమ్మెల్యేను కోరగా, నెలలో రెండు పర్యాయాలు పెద్దపల్లిలో, మరో రెండు పర్యాయాలు రామగుండంలో నిర్వహించడానికి అధికారులు నిర్ణయం తీసుకున్నారని మేయర్ తెలిపారు. గురువారం నిర్వహించే క్యాంప్‌లో లోకో మోటార , మానసిక వికలాంగులకు పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని ఆయన తెలిపారు. ఇది వరకే స్లాట్ బుక్ చేసుకున్న 80 మందికి రేపు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

– మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గంలోని ప్రజలందరూ గణనాథుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద ఆయన పూజ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. మతసామరస్యానికి తావు లేకుండా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు నిమజ్జనం రోజు గొడవలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చొప్పదండి పట్టణానికి చెందిన ఒక పాత్రికేయుడు మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. చాకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాచర్ల సంజు కుటుంబ



సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ మినుపాల తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాచర్ల వినయ్‌కుమార్, గాండ్ల లక్ష్మణ్, జహీర్, మావురం మహేష్, నరేష్‌రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చొప్పదండి ప్రభాతవార్త:**చొప్పదండి మండల పరిధిలోని పలు గ్రామాలలో మృతిచెందిన కుటుంబ సభ్యులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ మేరకు చాకుంట గ్రామానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు పెద్ది రాజేందర్ తండ్రి బాలయ్య, ఆర్నకొండ గ్రామానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ అద్యక్షులు చిలుముల స్వప్న, తండ్రి మల్లయ్య, కాట్నపల్లి కొలిమికుంట చొప్పదండి గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అనంతరం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన బిసవేణి శ్రీనివాస్ మృతి చెందగా ఆ కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అద్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, జిల్లా నాయకులు పురం రాజేశం, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆపన్నహస్తం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందగా ఆ మిత్రుని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచి అపన్నహస్తం అందించారు. ఈ మేరకు గర్శకుర్తి రాజ్‌కుమార్ అనారోగ్యంతో గత కొద్ది కాలం క్రిందట మృతి చెందగా 1989-90 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆ కుటుంబానికి బాసటగా నిలిచి మానవత్వాన్ని చాటు కున్నారు. వారందరూ యాభైవేల రూపాయలను పోగు చేసి చొప్ప దండి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మృతుని బార్య లావణ్య అతని కుమారుడు అమన్‌సాయి పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అబి నందించారు. చిన్ననాటి మిత్రులు అమేరికా దుబాయ్‌లో స్థిరపడిన ఇప్పన పెల్లి వేణుగోపాల్, నలుమాచు శ్రీరాం, గుడిపాటి కరుణాకర్ రెడ్డి, చల్లా మల్లేష్, ఎలిగేటి రఘుపతిలు స్పందించారని మిత్రులు తెలిపారు ఈ కార్య క్రమంలో మిత్రులు దూస రాము, ముద్దం తిరుపతి, ఎన్నం మునిందర్, కత్తి రమేష్, కొడూరి క్రిష్ణమూర్తి, నార్ల శివనాగరాజు, కల్లెం తిరుపతిరెడ్డి, మల్యాల మహేందర్, దూస లక్ష్మణ్, ఎండి గౌసోద్దిన్,గోవులకొండ అంజిబాబు, గర్శకుర్తి కనకయ్య, బత్తిని తిరుపతి, భూత్కురి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన తొంటి శారద కడారి కనుకయ్య, కొమురయ్య, రవిలకు సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ తిరుపతిరెడ్డి, కర్షక సొసైటి చైర్మెన్ వెల్మ ఎవన్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు వెల్మ బాలకృష్ణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కడారి కనకయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**గొల్లపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని హనుమాన్ దేవాలయం,బాబు జగ్జీవన్‌రాం సంఘం గణేష్ మండపాలలో కొలువుదీరిన గణనాథులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వారికి ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసా దాలు అందజేశారు.ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌ను శాలువాతో సత్కరించారు.అనంతరం భక్తులు అందించే అన్నదానం కార్య క్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,చెవులమద్ది హన్మండ్లు,చిర్ర గంగాధర్, జెరిపోతుల కొమురయ్య, చెవులమద్ది వినోద్, విక్రం,గంగాధర్,కిష్టంపేట రమేష్‌రెడ్డి, నేరెల్ల మహేష్,గౌతం,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటి భోజనం హోటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త**



:జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లిలో ఆర్డీవో కార్యాలయం సమీపంలో మన ఇంటి భోజనం హోటల్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బుధవారం ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్‌మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## చిట్యాలపల్లిలో పోషణమాసం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిట్యాలపల్లి అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషణమాసాన్ని నిర్వహించారు ఈసందర్భంగా గంగాధర ప్రాజేక్టు ఎసిడిపిఒ నర్సింగరాణి మాట్లాడుతూ పిల్లలకు గర్భవతులకు యుక్త వయసు కలిగిన వారికి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పంచాయితి కార్యదర్శి సారిక, డా. శ్రీకాంత్, ఎఎన్ఎం సుజాత, అంగన్‌వాడి టీచర్ గీతారాణి, ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు. ప్రాథమిక విద్య కిచెన్ గార్డెన్ ఆరోగ్య మహిళాపై అవగాహన కల్పించారు.

## అన్నదానం చేయడంలో సంతృప్తి ఉంటుంది

– మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ



**చొప్పదండి ప్రభాతవార్త:** అన్నదానం చేయడంలో చేసిన వారికి ఎంతో అత్మ సంతృప్తి ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని గణేష్‌నగర్‌లో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలోమండప కమిటి నిర్వహకులు కొక్కుల రాంమోహన్, పెంటి భూమయ్య, రామచంద్రం, నారాయణ, గౌడ లక్ష్మయ్య కస్తూరి శుభశేఖర్, వెంకటేశం, చెట్‌పల్లి నరేందర్, బాలి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్, స్కూల్ బ్యాగుల వితరణ

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు, స్కూల్ బ్యాగులు వితరణ చేశారు. చైర్మెన్ లయన్ చిదుర సురేష్ ముక్క శరత్‌కృష్ణ, మ్యాడం శివకాంత, బట్టి వినోద్, తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మం ప్రసాద్ వాటర్ బాటిల్‌ను తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పి. శ్రీదర్, తెలుగు ఉపాధ్యాయులు డా. బండపల్లి మల్లికార్జున్, జి. శ్రీవాణి, ఎం. శారద, ఎస్.ఉమాదేవి, సిఆర్‌పి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# మాయమవుతున్న మల్లెగుట్ట

**- జెసిబిలు ఏర్పాటు చేసి భూమి చదును**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

చందుర్తి, ప్రభాతవార్త.



భూ అక్రమార్కులు గుట్టలను సైతం వదలకుండా జెసిబిలు ఏర్పాటు చేసి కొండలను కరిగిస్తున్నారు. గుట్టలను చదును చేసి లక్షలాది రూపాయల భూముల్ని కబ్జా చేస్తున్నారు...

చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో ప్రభుత్వ భూమి లింగంపేట శివారు 94 సర్వే నెంబర్, 588 మల్యాల శివారులో మల్లెగుట్ట ప్రాంతంలో అక్రమార్కులు భూమి కబ్జాకు పాల్పడుతున్నారు. మల్లెగుట్ట ప్రాంతంలో గుట్ట ఉండటంతో గుట్ట చుట్టూ భూమిని చదును చేస్తూ భూ కబ్జాకు పాల్పడుతున్నారు. జెసిబి యంత్రాలను ఏర్పాటు చేసి గుట్ట చుట్టూ చదును చేస్తూ భూమిని ఆక్రమిస్తున్నారు. భూమిని చదును చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలకు తావునిస్తుంది. మల్లెగుట్ట చుట్టూ లావాని పట్టాలు ఉండటంతో దాని పక్కన ప్రభుత్వ భూమి ఉండటంతో ఇదే అదునుగా చూసి కబ్జాకు పాల్పడుతున్నారు. విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కావడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు**

**- తహశీల్దార్ శ్రీనివాస్**

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట శివారులో మల్లెగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని సమాచారం వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు ఉంటే రెవెన్యూ కార్యాలయానికి వచ్చి చూపించాలని అన్నారు. చట్టవిరుద్ధంగా భూ అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

# మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నిందితురాలు

**- సహకరించిన మరో వ్యక్తి అరెస్ట్**

**- మీడియాలో రిపోర్ట్స్ గా పెట్టిస్తానట్టు అధిక మొత్తంలో డబ్బులు వసూలు**

**- అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు**

**- వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న నిందితురాలిని.... సహకరించిన మరో వ్యక్తి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని వేములవాడ ఎఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... చింతలటాన గ్రామం ఆర్ఆర్ కాలనీకి చెందిన చొక్కారపు వనజ తండ్రి మల్లయ్య అనే మహిళా గత కొన్ని సంవత్సరాల నుండి తాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని వేములవాడ చుట్టూ పక్క గ్రామాలకు చెందిన యువకులను మోసపూరితమైన మాటలు చెప్పి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నందు రిపోర్టర్లుగా పెట్టిస్తానని, జిల్లాలో తనకు చాలా మంది పెద్ద పెద్ద ప్రభుత్వ అధికారులు పరిచయం ఉన్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాను ఏది చెబితే అదే ప్రభుత్వ అధికారులు చేస్తారని నమ్మించి అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ఈ కార్డ్స్ ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల ప్లాట్లు, ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూములు ఇప్పిస్తానని చెప్పి 2019 సంవత్సరంలో మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య వద్ద నుండి దాదాపు 16 లక్షల రూపాయలు తీసుకోని మోసం చేసింది. అదే విధంగా చందుర్తి మండలం లోని రామన్నపేట గ్రామంకు చెందిన పేద రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తంగళ్ళ పల్లి మండలంలోని సారంపల్లి గ్రామ శివారులో ఇప్పిస్తానని చెప్పి నమ్మించి దాదాపు 10 లక్షల రూపాయలు తీసుకోని చొక్కాల వనిజ మోసం చేసిందని పేర్కొన్నారు. మోసపోయిన బాధితుల ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితురాలిని, నిందితురాలికి సహకరించిన మల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాస్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని, చొక్కాల వనజ చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండి పూర్తి సహకారం అందిస్తామని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

## వినాయకుడికి పూజలు నిర్వహించి మాజీ జడ్పిటిసి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నెలకొల్పిన వినాయకులకు చందుర్తి మాజీ జడ్పిటిసి నాగం కుమార్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి మాట్లాటడుతూ వినాయకుడి కృపాకటాక్షలతో ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నాగం కుమార్‌ను నిర్వహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ మాజీ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పత్తిపాక తిరుపతి, వెంకటేష్, రాము తదితరులున్నారు.

## నవరాత్రుత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణ పరిధిలో పలు మండపాలను సందర్శించి, మండపాల నిర్వహకులతో సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ గణేష్ మండపాలను జియో ట్యాగ్ చేయటం జరిగిందని అన్నారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని, గణేష్ మండపాల వద్ద శోభయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డిజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వీర ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# వేములవాడ వార్త



## గ్రామ పంచాయతీకి వైకుంఠ రథం వితరణ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి గ్రామ పంచాయతీకి మూడు లక్షల 50వేల రూపాయల విలువజేసే వైకుంఠ రథాన్ని ప్రముఖ ఎన్ఆర్ఐ మోతే రాములు బుధవారం వితరణ చేశారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ మోతే రాములు తన తాత నర్సయ్య నానమ్మ మోతే బుధవ్వ వారి కుమారులు మల్లయ్య, రాజయ్య, లచ్చయ్య, ఓదెలు, రాములు స్మారకార్థం మోతే రాములు గ్రామంలో మృతి చెందిన వారి అంత్యక్రియలు నిర్వహించేందుకు మూడు లక్షల 50వేల రూపాయలతో వైకుంఠ రథనాఇ్న తయారు చేయించారు. ఈ రథనా న్న బుధవారం గ్రామ పంచాయతీకి చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ నటరాజ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మోతే రాములు గ్రామస్తులకు అప్పగించారు. ఎన్ఆర్ఐ మోతే రాములు ఇప్పటికే గ్రామానికి బాడీ ఫ్రీజర్, అంబులెన్స్ ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం, మహానీయుల విగ్రహాల ఏర్పాటు కోసం ఆర్థిక సహాయంతోపాటు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు ఆర్థిక సహాయం అందజేశారు. చందుర్తి గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేసిన మోతే రాములును అధికారులు, నాయకులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎన్ఆర్ఐ మోతే రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ శ్రీనివాస్, గొట్టే ప్రభాకర్, తిప్పని శ్రీనివాస్, బత్తుల కమలాకర్, మార్త సత్తయ్య, పులి సత్యం, అజీం, చిర్రం తిరుపతి, కత్తి తిరుపతి గౌడ్, లింగాల మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

## అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త.



శిశు సంక్షేమ శాఖ, షీ టీం ఆధ్వర్యంలో బుధవారం బాలల లైంగిక వేధింపులపై చందుర్తి మండలం సనుగుల, లింగంపేట, ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీ టీం ఎఎస్ఐలు ప్రమీల, ప్రియాంక, చందుర్తి ఎఎస్ఐ బాపు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు, పొక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే 100, 1098కు 871256425 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, ఐసిపిఎస్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, చైల్డ్ లైన్ సూపర్ వైజర్స్ రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తి సహకార సంఘంలో విచారణ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల వ్యవసాయ రుణాలు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు రావడంతో జిల్లా సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ రాములు బుధవారం చందుర్తి సంఘ కార్యాలయంలో విచారణ చేపట్టారు. 51 విచారంలో భాగంగా అన్ని రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. 15 రోజుల పాటు విచారణ సాగుతుందని అధికారులు తెలిపారు.

# పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పునరుద్ధరించిన పోలీస్ గెస్ట్‌హౌస్, మహాలక్ష్మి విధి నుంచి కెజిబివి వరకు ఏర్పాటు చేసిన 16 సిసి కెమరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ద్వారా జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూనే యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో సిసి కెమరాల ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని, ఒక్క సిసి కెమరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రద్దీ నేపథ్యంలో వారి భద్రత దృష్టిలో ఉంచుకొని వేములవాడ పట్టణంలో మోడ్రన్ పోలీస్ స్టేషన్, అదనపు సిబ్బంది కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, వేములవాడ పట్టణ పరిధిలోని పెరిగిన ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో నిరంతరం విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరమని, దానికి అనుగుణంగా వేములవాడ పట్టణ పరిధిలో సిబ్బంది కోసం విశ్రాంతి గదులను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ సిబ్బందికి ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న కమంలో సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, రమేష్, అంజయ్య, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఉన్నారు.



## గంగాపురికి ప్రత్యేక గీత కార్మిక సొసైటీని ఏర్పాటు చేయాలి

మంథని - ప్రభాతవార్త



మంథని గీత కార్మిక సొసైటీలోఅవినీతి అక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో గంగాపురిలో ప్రత్యేక గీతాకార్మిక సహకార సొసైటీ ఏర్పాటు చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తాటి సమ్మయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీతా సొసైటీలో గడిచిన 15 సంవత్సరాలుగా వచ్చిన ఆదాయం, ఖర్చుల వివరాలుచెప్పటం లేదని ఇక్కడ అనేక అవకతవకలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. గంగాపురి గీతాకార్మికులందరం కలసి ప్రత్యేక కమిటీని నియమించుకోవటం జరిగిందని దీనిని ప్రభుత్వం గుర్తించి గంగాపురి గీతాకార్మిక సంఘంసొసైటీగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గంగాపురి సొసైటీ ఏర్పాటుకు మంథని సొసైటీవారు అడ్డువస్తే సహించేది లేదని మా న్యాయమైన కోరికలు ఆమోదించాలని ఈ సందర్భంగా వారు ఎక్సైజ్ శాఖకు, పోలీసుశాఖకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గీతాకార్మికులు తాటి మల్లయ్యగౌడ్, తాటి నాగేంద్రబాబుగౌడ్, మాచిడి అజేయ్‌గౌడ్, ఏగోలపు చిన్న శంకర్‌గౌడ్ త దితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు డ్రైవ్ లో కమలాపూర్ ముందంజలో ఉండాలి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధిగా మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ బండి కోటేశ్వర్ రావు మాట్లాడుతూ... ప్రతి ఆరేళ్ళకోసారి నిర్వహించే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తిలకించారు. పార్టీలోని పాత, కొత్త కార్యకర్తలు స్వచ్ఛందంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. కోటేశ్వర్ పార్టీ కార్యకర్తలను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ లో నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు. రిజిస్ట్రేషన్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 అందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కమలాపూర్ మండలాన్ని సభ్యత్వ నమోదులో అగ్రగామిగా నిలపాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కమలాపూర్ మండలం అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పంజాల సారయ్య, మాజీ ఎంపిటిసి జేరిపోతుల రమేష్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి బూర కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ తోర్ని చిరంజీవి, సింగిల్ విండో డాక్టర్ కుక్కల సురేందర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

**- ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు నిమజ్జన వేడుకలను ముత్తారం మండలం ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ గోపతి నరేష్ సూచించారు. ముత్తారం మండలంలోని ముత్తారం, కేశనపల్లి గ్రామాల్లో నెలకొల్పిన గణేష్ మండపాలను ఆయన సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. నిమజ్జన సమయంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా వేడుకలను నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో పండగ వేడుకలను జరుపుకోవాలే తప్ప డిజె సౌండ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. పోలీసుల నియమ, నిబంధనలను పాటిస్తూ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని వారికి సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ రమేష్, సిబ్బంది ఉన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద మహంకాళి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు.ముందుగా ప్రత్యేక పూజలను నిర్వహించగా, వ్యాపార వేత్త వేణు మలానీ పాల్గొన్నారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. వ్యాపార వేత్త ప్రవీణ్ రావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్, మహంకాళి యూత్ సభ్యులు కె.శ్రీనివాస్, ఎం.లక్ష్మణ్, పి.రామకృష్ణ, కె.అనిల్, కె.వినయ్, సూర్య, హరీష్, సాయివర్మ తదితరులున్నారు.

## కల్లూర్‌లో గణేష్ నవరాత్రోత్సవాలు

కోరుట్ల రూరల్,



మండలంలోని కల్లూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోవాలలో భాగంగా మండపం వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,మెట్‌పల్లి మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమం

పాలకుర్తి, ప్రభాత వార్త:



పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ ఆటో స్టాండ్ వద్ద బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతగా బసంత్ నగర్ మెడికల్ ఆఫీసర్ హిమ బిందు ఉండి అన్నదానం నిర్వహించారు. కాగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్నూరు మెడికల్ ఆఫీసర్ విష్ణు, బసంత్ నగర్ ఏఎస్ఐ సత్యనారాయణ, ఆటో స్టాండ్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- నేటి నుంచి అడవి శ్రీరాంపూర్‌లో వైద్య శిబిరం**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఈ నెల 12, 13న ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, రేపు హోమియోపతి వైద్యురాలు డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో హోమియోపతి ఉచిత శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

వీణవంక, ప్రభాత వార్త:

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయని ఎంపిడివో మేరుగు శ్రీధర్ అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బాలికల క్రీడల ప్రారంభోత్సవం ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా ఎంపిడివో హాజరై ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లో పాల్గొనడంతో మానసిక ప్రశాంతతతో పాటు చదువుల్లో మంచి ప్రతిభ కనబరుస్తారని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి కీర్తిని తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, పిడి శ్రీనివాస్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో చురుగ్గా అభివృద్ధి పనులు

- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

- నగర 15వ సర్వసభ్య సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పాలక వర్గ 15వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నంప్రభాకర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని, సుమారు 8వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండంకు 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రికి, మంత్రులకు, సాధించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కొంత సమయం సమావేశంలో గంధర గోళం ఏర్పడింది. దీంతో మేయర్ 15 నిమిషాల పాటు సభను వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తరువాత ఆర్ఎఫ్‌సిఎల్ అంశంతోపాటు మొత్తం 23 అంశాలతో అజెండా ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థతోపాటు వివిధ విభాగాల అధికారులున్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సోషల్ మీడియాలో తెలువని కాంటాక్ట్ నంబర్ల ద్వారా అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్‌కాల్స్ పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రామ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించకూడదని సూచించారు. కాలానుగుణంగా పెరుగుతున్న సాంకేతికతను మంచి కొరకే వినియోగించుకోవాలి కాని అది చెడుకు తోడ్పడకూడదన్నారు. చెడుకు సులువుగా ఆకర్షితులవుతారని, అవసరమైతేనే సెల్‌ఫోన్‌ను ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, ఉపాధ్యాయులు తాడూరి సంపత్‌కుమార్, రాజు, కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయశ్రీలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మంటపాలకు లడ్డు ప్రసాద వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని వినాయక మంటపాలకు బుధవారం గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ వితరణగా లడ్డు ప్రసాదాన్ని అందచేశారు. ముందుగా పూజలు నిర్వహించి అనంతం ఊరేగింపుగా తరలివెళ్లి గ్రామాల్లోని మంటపాల నిర్వహకులకు లడ్డులను వితరణగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు పార్థసారధి శర్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి చెంది, ప్రజలు సుభిక్షంగా ఉండాలని గ్రామ హితమే అభిమతంగా వినాయక మంటపాలకు ప్రసాదంగా లడ్డులను వితరణగా అందచేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పురోహితులు రామశర్మ, జంగం విద్యాసాగర్, శివకుమార్, హరిప్రసాద్‌రాజు, మెట్టు శ్రీనివాస్‌లతో పాటు పటువురు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ పాఠశాలలో ఇన్వెస్టిచర్ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్‌లో బుధవారం జగిత్యాల బ్రాంచ్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమీషనర్ తెలంగాణ జోన్ బిఎం గోపాల్‌రెడ్డి,పాఠశాల హెడ్ బాయ్,హెడ్ గర్ల్,ఇతర క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ప్రేరేపించే విధంగా నారాయణ సంస్థ నిర్వహించే ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేసుకొని వారికి నిదులు కేటాయించే ప్రక్రియను వారి విధులు గురించి,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కరీంనగర్ జోన్ ఎజిఎం చైతన్యరావు,ఆర్ఐ సత్యంరావు,ప్రిన్సిపల్ గట్ల ప్రకాష్,అకాడమిక్ గ్రీన్ మనోజ్,ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో గణేశుడి నిమజ్జనం

ధర్మపురి,ప్రభాతవార్త :



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.ఉదయం వేళలో గణేశుడికి పూజలు నిర్వహించిన లక్ష్మణ్‌కుమార్ తదుపరి స్థానిక కాంగ్రెస్‌నాయకులతో కలిసి క్యాంపు కార్యాలయం నుండి ఊరేగింపుగా గోదావరి నదికి గణనాథుడిని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.అలాగే కొద్ది రోజుల్లో నిర్వహించే గణపతి నిమజ్జనం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుముల లక్ష్మణ్,జక్కు రవీందర్,చీపిరిశెట్టి రాజేష్,సుముఖ్,కస్తూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడాకారుల ఎంపిక

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ పాఠశాలలో క్రీడా సెలక్షన్స్ బుధవారం రోజున లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో గాయత్రి ప్రారంభించారు.ఎంఈవో మాట్లాడుతూ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మీమీ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.క్రీడ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ఉద్యోగ అవకాశాల్లో ఉన్నత చదువులలో క్రీడా కోటా ఉంటుంది కాబట్టి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆపదలో ఆపన్న హస్తం అందిస్తున్న అల్లం వినోద్‌రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నిరుపేద కుటుంబాలను ఆదుకునే ఆపద్బాంధవుడిలా అల్లం వినోద్ రెడ్డి ముందుకు సాగుతున్నారని పలువురు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ నగర్‌కు చెందిన నూనె రాజ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందగా, విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలోని నిరుపేదలకు ఎమ్మెల్యే విజ్జన్నపై అభిమానంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూనె పరమేశ్వర్, మల్లేష్, మొండయ్య, నర్సయ్య, అహ్మద్ తదితరులున్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధి, సమస్యలపై ముఖ్యమంత్రికి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



11కె 1ఎ గనిలో పని చేస్తున్న శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్.వెంకటస్వామి అన్నారు. గనిలో పని చేస్తున్న శ్రీనివాస్ అనే కార్మికుడు అస్వస్థతకు గురై పడిపోవడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రి రామకృష్ణాపూర్‌కు తీసుకు రాగా అక్కడ ఆయనను పరీక్షించిన వైద్యులు శ్రీనివాస్ చనిపోయాడని చెప్పడం జరిగిందని, యాజమాన్యం కార్మికుల రక్షణ విషయంలో పూర్తి స్థాయిలో పట్టించుకోవడం లేదని, అందువల్లనే నిరంతరం ఇలాంటి సంఘటనలు జరిగి కార్మికులు మృతి చెందుతున్నారని అన్నారు. శ్రీనివాస్ మృతిని గని ప్రమాదంగా గుర్తించి రావాల్సిన బెనిఫిట్స్ అన్ని తొందరగా ఇప్పించి, వారి డిపెండెంట్‌కు సూటబుల్ జాబ్ కల్పించి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పోషణ అభియాన్‌పై అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్‌వాడీ రెండవ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు జ్యోతి విద్యార్థులకు అంగన్‌వాడీ సేవలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆట వస్తువులు, కథల పుస్తకాలతో అవగాహన కల్పించారు. అలాగే బండపల్లి, మర్రిగడ్డ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పోషణ అభియాన్ కార్యక్రమంలో బాగంగా కథల పుస్తకాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, విజయ పాల్గొన్నారు.

# విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు.బుధవారం రోజున జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామంలో హెల్త్ క్యాంపును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారని,డెంగ్యూ పరీక్షలు చేస్తున్నారని ఇప్పటి వరకు డెంగ్యూ జ్వరం బారిన ఎవరు పడలేదని,వైరల్ ఫీవర్స్ వస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదని కలెక్టర్ రిజిస్ట్రర్‌కు చెక్‌చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో కానీ నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో వాటర్ బాటిల్స్,టైర్స్ వంటి వాటిలో దోమలు వృద్ధిచెందే అవకాశం ఉందని,అలాగే ఇంటి చుట్టూ ప్రక్కల పరిసరాలలో నీరు నిల్వఉన్న స్థలంలో దోమలు ఉండే అవకాశం ఉందని,వ్యక్తిగత పరిశుభ్రతపై అధికారుల బృందాలు అవగాహన కల్పిస్తున్నాయని ప్రజలు సహకరించాలని కోరారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని విషజ్వరాల బారిన పడకుండా ఉండాలని కోరారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయుద్దిన్,జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముసుగు జైపాల్ రెడ్డి,డిప్యూటీ డిఎం అండ్ ఎచ్‌వో శ్రీనివాస్,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరులకు జోహార్లు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళి అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జిల్లా అటవీ శాఖ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అభివృద్ధి పనులకు భూకేటాయింపులు పకడ్బందీగా జరగాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని - ప్రభాతవార్త** మంథని పట్టణంలో చేపట్టే అభివృద్ధిపనులకు అవసరమైన భూకేటాయింపులు పకడ్బంధీగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదికారులనున ఆదేశించారు. బుధవారం మంథని పట్టణంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం వివిధ ప్రభుత్వభూములను కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలసి పరిశీలించారు. మంథని శివారులోని పాత డంపింగ్‌యార్డు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భూమి లెవలింగ్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అంబేడ్కర్ నగర్‌లోని బ రైకుంట చెరువును పరిశీలించి వివరాలుతెలుసుకున్నారు. మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలోని 5ఎకరాల ప్రభుత్వ స్థలం, చైతన్యపురి కాలనిలోని బాలుర హైస్కూల్, బాలికల పాఠశాల, వ్యవసాయ మార్కెట్ కమిటి ఎదురుగా దేవాదాయ శాఖ పరిధిలోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బ ంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలోని సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌నిరా ్మణం, సబ్‌స్టేషన్ నిర్మాణం, నూతన ఆర్డీవో, తాహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపటుటకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలోని అందుబాటులోని ప్రభుత్వ స్థలాల స్కెచ్‌లను పూర్తి చేసి ఏ అభివృద్ధి కార్యక్రమానికి ఎక్కడ వీలుగా ఉంటుందో వివరాలతో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో హనుమనాయక్, అసిస్టెంట్ డైరక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్సు శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యపై కలెక్టర్‌కు వినతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని సుబాష్ నగర్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యపై దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం, ప్రధాన కార్యదర్శి అంబాల నరేష్ బుధవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసి విన్నవించారు. సుభాష్ నగర్‌లో అప్పుడున్న తెల్ల కల్లు దుకాణం పక్కన ఉన్న డ్రైనేజీ పెద్దపల్లి మొత్తం డ్రైనేజీ నీరు కానీ, వర్షం నీరు కానీ ఆ డ్రైనేజీ నుంచే వెళ్లడం జరుగుతుందని, 22 ఫీట్లు ఒకప్పుడున్న డ్రైనేజీని ఇరువైపులా ఉన్న వారు వెడల్పుగా ఉన్న డ్రైనేజీని చిన్నగా చేసి దానిపై సిసి రోడ్డు వేసి దాన్ని వెనుక వైపు, ఇరువైపులా ఉన్న వారు రోడ్డుగా వాడుకుంటున్నారని, వర్షం వస్తే నీరు ఆగకుండా ఉండాలంటే డ్రైనేజీపై ఉన్న సిసి రోడ్డును తీసి ఓపెన్ చేస్తే తప్ప నీరు పోయే పరిస్థితి లేదని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఈ వినతి ద్వారా వారు కోరారు.



# రామగుండం కమిషనరేట్‌లో 4, 656 గణేష్ విగ్రహాల ఏర్పాటు

## - జియో ట్యాగింగ్ ద్వారా భద్రత - రామగుండం సిపి ఎం.శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా రామగుండం కమిషనరేట్‌లో 4656 గణేష్ విగ్రహాల ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఇందులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2251 గణేష్ విగ్రహాలకు ఈ సంవత్సరం పోలీస్ వారి నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకున్నారని సిపి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాలను, నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు పటిష్ట చర్యలలో భాగంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అన్ని వినాయక మండపాల ప్రతిమలకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్యాట్రోకార్, బ్లూకోట్స్ సిబ్బంది, అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లాఅండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.



# గణేష్ నిమజ్జన ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై సిపి పరిశీలన





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. వినాయక నిమజ్జనం గోదావరి వంతెనపై నుంచి జరుగనున్నదని, సిబ్బంది, బందోబస్తు ఏర్పాట్లు మంచినీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాల గురించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోపాటు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, జైపూర్ ప్రాంతాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు రానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా నిమజ్జనంకు వచ్చే వాహనాల రూట్, వాటి ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు, ఆదేశాలు ఆరీ చేశారు. నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం ఈసారి మరింత కట్టుదిటమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిపి వెంట అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, గోదావరిఖని ఎసిపి రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, టూటౌన్ సిఐ ప్రసాద్ రావు, శ్రీరాంపూర్ సిఐ మోహన్, రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేంద్ర ప్రసాద్, సింగరేణి అధికారులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులున్నారు.

# కళాశాలలో మౌలిక వసతులకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ వారు అటానమస్ హోదా జారీచేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన కళాశాల ఉపాధ్యాయులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ వారు కళాశాలకు బి++గ్రేడ్ ఇవ్వడం జరిగింది..పిఎం ఉషా కార్యక్రమంలో భాగంగా 4 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.టెండర్ కూడా పూర్తి అయ్యింది అని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు.నూతన బిల్డింగ్ ప్లాన్ కూడా బాగుందని,ఆడిటోరియం ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని,కళాశాలలో సమస్యలు దృష్టికి వచ్చాయని,పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.కరీంనగర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో పాటు జగిత్యాలకు అటానమస్ రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,కౌన్సిలర్ చుక్క నవీన్,ప్రిన్సిపల్ రామకృష్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మసీదుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణానికి చెందిన పది మసీదులకు సిడిఎఫ్ నిధులు 48 లక్షలు మంజూరు కాగా చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మజీద్ కమిటీలకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో అన్ని మజీద్‌లకు దాదాపు 1 కోటి 50 లక్షలపైగా నిధులు మంజూరు చేయడం జరిగింది.ప్రతి మజీద్ అభివృద్ధికి 4 లక్షలు తక్కువ కాకుండా నిధులు కేటాయించడం జరిగింది.జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 9 ఆలయాలకు 10 లక్షల చొప్పున టిటిడి నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.కులమతాలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,అబ్దుల్ ఖాదర్, ముజాహిద్,గౌస్, రియాజ్‌ఖాన్, అధ్యక్షులు ముజీబ్‌భాయ్, అహమ్మద్, నవీద్, కౌన్సిలర్‌లు పంబాల రాంకుమార్,గుర్రం రాము,నాయకులు రామ్మోహన్‌రావు,సదర్‌లు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదని రైతు ఆత్మహత్యాయత్నం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రుణమాఫీ జరుగక ఆత్మహత్యకు పాల్పడిన కథలాపూర్ మండల భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన రైతు సాగర్ రెడ్డిని జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించిన జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావ వసంతసురేష్ సందర్భంగా వసంత మాట్లాడుతూ రుణమాఫీ జరగక కథలాపూర్ మండలం భూషణ్‌రావుపేట చెందిన సాగర్ రెడ్డి రైతు ఆత్మహత్యకు పాల్పడడం విచారకరం రుణమాఫీ జరగకున్న కనీసం మెరుగైన వైద్యం అందించే పరిస్థితి లేదు.విషజ్వరాలు ప్రబలుతున్న పరిస్థితిలో వైద్యులు ఆసుపత్రిలో లేకపోవడం విచారకరం.డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మాటిచ్చి తప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.ఆగస్టు 15 తర్వాత కూడా మాఫీ పూర్తి కాలేదని అప్పుల బాధ ఆవేదనతో ఆత్మహత్యయత్నం.ప్రజా ప్రయోజనాల కోసం పని చేస్తామనే ప్రజాప్రతినిధులు అధికారులు ఫెయిల్ అయ్యారు.రుణమాఫీ జరిగిందని సంబరాలు చేసుకున్న ప్రజాప్రతినిదులు ఈ ఘటనపై ఎం.సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం,మాజీ ఎఎంసి డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి,రూరల్ మండల నాయకులు పడిగేల గంగారెడ్డి,హరీష్,పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు ప్రణయ్,సెక్రటరీ నీలి ప్రతాప్‌యూత్ నాయకులు మణికంఠ హరికృష్ణ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ హౌస్‌పై మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోగల పుష్పక్ సీట్ హౌస్‌పై ఎమ్మార్పిఎస్ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు.స్వీట్‌హౌస్‌కు నలుగురు వెళ్లారు.అక్కడ స్వీట్‌హౌస్ యజమానికి నలుగురు మధ్యన స్వీట్‌హౌస్‌లో శుభ్రత విషయమై మాట మాట పెరిగింది.జరుగుతుంది మీరు తయారుచేసిన ఫుడ్ తినడం వలన చాలామందికి వాంతింగ్ మోషన్స్ జరిగినట్లు గతంలో పలు ఆరోపణలు ఎదుర్కోవడం జరిగింది.ఈ స్వీట్ హౌస్‌పై ఫుడ్ ఇన్స్పెక్టర్,సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ నాయకుల డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు స్పందిస్తూ విజిట్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాంమాదిగ,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్‌మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్‌మాదిగ,జిల్లా నియోజకవర్గ కో కన్వీనర్ పోడేటి సునీల్‌మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ,మున్సిపల్ చైర్మన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలతో చింతకుంట చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో నిమజ్జనంకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయుటకు గాను 35 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని,శోభాయాత్ర రహదారి వెంబడి గుంతలు లేకుండా ఏర్పాట్లు జరుగుచున్నవని,అలాగే చింతకుంట చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని ప్రజలకు,భక్తులకు ఎలాంటి ఆస్కారం కలగకుండా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మదుసూదన్,మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య,ఏఈ శరన్,కౌన్సిలర్ బాలె లతశంకర్,ఆర్మూర్ పవన్ స్థానికులు,పోలీస్ సిబ్బంది,గంగాపుత్ర సంఘం నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇరాక్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులు

నాలుగు నెలలుగా జీతాలు లేవు

స్పందించిన ప్రజావాణి అధికారి దివ్యా దేవరాజన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇరాక్ దేశంలోని బస్రాలో గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కంపెనీ యాజమాన్యం ఇబ్బంది పెడుతున్నదని ముగ్గురు బాధితుల పక్షాన వారి కుటుంబ సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.బాధితుల వెంట టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి,ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూకె ఉపాధ్యక్షులు రంగుల సుధాకర్‌గౌడ్,ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మహ్మద్ బషీర్ అహ్మద్‌లు ఉన్నారు.జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొరండ్లపల్లికి చెందిన పంగ సత్తయ్య,బుగ్గారం మండలం సిరికొండకు చెందిన బట్టు హరీష్,నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం తల్వేదకు చెందిన ఒరికె నడిపి రాజన్న గత రెండేండ్లుగా ఇరాక్‌లోని బస్రా పట్టణంలో ఒక నిర్మాణ కంపెనీలో కూలీలుగా పనిచేస్తున్నారు.ఇరాక్‌లో చిక్కుకున్న బాధితులు పంగ సత్తయ్య,భార్య రమ,బట్టు హరీష్,తల్లి సుగుణ,ఒరికె నడిపి రాజన్న,భార్య గంగలతలు ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యా దేవరాజన్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.నాలుగు నెలల జీతం బకాయిలు,ఉద్యోగ అనంతర ప్రయోజనాలు ఇప్పించి ముగ్గురిని ఇరాక్ నుంచి ఇండియాకు తెప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం జిఎడి ఎన్నారై అధికారి ఎస్.వెంకటరావుతో దివ్యా దేవరాజన్ వెంటనే ఫోన్‌లో మాట్లాడారు.ఇరాక్‌లోని ఇండియన్ ఎంబసీ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాలని కోరారు.తర్వాత బాధితుల కుటుంబ సభ్యులు సచివాలయంలోని ఎన్నారై విభాగం అధికారి ఇ.చిట్టిబాబును కలిసి వివరాలు అందజేశారు.

## ప్రెస్‌క్లబ్ గణపతి వద్ద ప్రముఖుల ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల ప్రెస్‌క్లబ్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన గణేశునికి పలువురు ప్రముఖులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్‌గౌడ్,డిఎస్పీ రఘుచందర్,టౌన్ సిఐ వేణుగోపాల్,మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి,మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు గాజుల రాజేందర్,కూసరి అనిల్,జగన్,గణేష్,ఉత్సవ సమితి అధ్యక్షులు ఎసిఎస్ రాజు,తపస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,వొల్లం మల్లేశం,తదితరులు గణేశుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు పట్టణ ప్రజలు పాత్రికేయులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, తహశీల్దార్, సిఐ, ఎంపిఓ లతో కలిసి కమలాపూర్ పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి స్థలాన్ని పరిశీలించారు. రాబోయే పండుగ కోసం సజావుగా, సురక్షితమైన ఇమ్మర్షన్ ప్రక్రియను నిర్ధారించడానికి బృందం స్థానాన్ని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అంబాల ప్రభాకర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటు న్న నివేషణ స్థలాలు ఇప్పించడం కోసం సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో ఉన్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి నివేషణ స్థలాలు ఇస్తామని ప్రకటన చేసి ఒప్పించిన ఐజెయు నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద అనేక ధర్నాలు, రాస్తారోకోలు చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ ప్రకటించే వరకు సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత శ్రీనివాస్ రెడ్డి ది అని కొనియాడారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హయంలో జర్నలిస్టుల సమస్యలన్ని తీరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అన్ని రంగాలలో మహిళలు ఎదగాలి

**టేకుమట్ల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**
అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఎదగాలని ఎంపిడివో అనిత అన్నారు. టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో ఎమ్మార్పీ బిల్డింగులలో ఏపిఎం వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కార్యక్రమానికి టేకుమట్ల ఎంపిడివో అనిత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం మహిళ శక్తి అనే కార్యక్రమంలో 11 రకాల యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో గేదలు ఆవులు, క్యాంటీన్స్, పెరటి కోళ్ల, మదర్ యూనిట్స్, అనేకమైన రకాల యూనిట్లు మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేశారని ఎంపిడివో అనిత అన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ రాకేష్ గేదెలను పెరటి కోళ్ల ఎంపికైన మహిళలకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేష్, డిపిఎమ్స్ సోమయ్య, పాం.డిపిఎం రవి, ఫైనాన్స్ డిపిఎం నారాయణ, బ్యాంక్ మేనేజర్స్, సిసి రాజేందర్, మంజుల, కంప్యూటర్ ఆపరేటర్, ఎమ్మెస్. ఏ స్వాతి వివోఏలు సుమతి విజయ స్వరూప స్వప్న సాంబశివుడు ఎంపికైన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్‌కు ఎంపికైన పాత్‌ఫైండర్ పాఠశాల విద్యార్థి

**ఐనవోలు,ప్రభాతవార్త**
హైదరాబాద్ జేఎన్టీయూ స్టేడియంలో ఇటీవల జరిగిన బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో పాత్‌ఫైండర్ పాఠశాల విద్యార్థి గుంపుల అశ్వతేజరెడ్డి అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభానుద్దీన్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు,ప్రిన్సిపాల్ సుభానుద్దీన్,వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్,ఉపాధ్యాయ బృందం అశ్వతేజరెడ్డిని అభినందించారు.

## ప్రభుత్వ పాలనా విభాగం పనితీరు ఆదర్శం

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగాన్ని కేయూ పాలక మండలి సభ్యులు పుల్లూరు సుధాకర్ బుధవారం సందర్శించి విభాగం అధిపతి ప్రొ.పెదమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విభాగం పనితీరును పరిశీలించారు. ఈసందర్భంగా కేయూ పాలక మండలి సభ్యులు సుధాకర్ మాట్లాడుతూ విభాగం అధిపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి విభాగం పనితీరు బాగుందని, విద్యార్థుల ప్రయోజనార్థం లైబ్రరీ ఏర్పాటు తరగతుల నిర్వహణ, సీసీకెమెరాల ఏర్పాటు, మహిళా విద్యార్థులకు ప్రత్యేక వాష్‌రూంల ఏర్పాటు, రిటైర్డ్ ప్రొఫెసర్లతో గెస్ట్ లెక్చర్ల కార్యక్రమాలు మొదలగు కార్యక్రమాలతో విభాగం పనితీరు చాలా ఉన్నతంగా ఉందని తెలియచేశారు.

## గణేశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
గణేశుడి ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండాలని జమ్మికుంట తహశీల్దార్ గట్ల రమేష్ బాబు అన్నారు. బుధవారం గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట బస్టాండ్ దగ్గర హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడిని జమ్మికుంట తహశీల్దార్ గట్ల రమేష్ బాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.... ప్రజలకు సకల శుభాలు జరిగి విఘ్నాలు తొలగిపోవాలంటే ఆ గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన కోరారు. అనంతరం హనుమాన్ ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. లేనివారికి పెడితే పుణ్యం వస్తుందని, అన్నాన్ని వృధా చేయవద్దని ఆయన కమిటి సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్, సర్వేయర్ మనోజ్, కుమార్, రెవెన్యూ సిబ్బంది, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని వీరేష్‌ను కలిసిన పులి దేవేందర్ ముదిరాజ్

**రాయపర్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మేపా రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలలో అత్యంత వెనుకబడిన తరగతులలో మన ముదిరాజ్ కులం ఉందని, వారికి సరైన ఇండ్లు లేక చదువులేక ఆర్థికంగా చితికిపోయి చాలా వెనుకబడి ఉన్నారని, ఇప్పటికైనా బీసీ సామాజిక వర్గాల్లో ముదిరాజ్ జాతికి ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకరావాలని, అలాగే కార్పోరేషన్ రుణాలు పూర్తిగా సబ్సిడీతో అందించి వాళ్ల ఆర్థిక స్థోమతను నిలబెట్టే విధంగా ఉండాలన్నారు. అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీడి నుంచి బీసీ ఎకు మార్చాలని దేవేందర్ ముదిరాజ్ డిమాండ్‌చేశారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ముదిరాజులను పట్టించుకున్న పాపాన పోలేదని, చెరువులలో సబ్సిడీ చేప పిల్లలు నాణ్యమైనవి ఇస్తా అని అవికూడా ఇవ్వడం లేదని, ఎలా బతకాలన్నారు. ముదిరాజుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని వీరికి స్వతహాగా భూములు కూడా లేక వ్యవసాయదారుల వద్ద కూలీ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ఒకప్పుడు రాజుగా ఏలిన ముదిరాజును మళ్లీ ప్రభుత్వం గుర్తించి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు ప్రభుత్వాన్ని మేల్కొల్పాలని తెలియచేశారు. కార్యక్రమంలో రాయపర్తి మెపా మండల అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, బెప్ప మండల ఉపాధ్యక్షులు షాపురం సాయన్న, మెప మండల కార్యదర్శి కనుకుంట్ల సతీష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు..

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరుపెట్టాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడాన్ని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునాహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డా.శేషు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలనే ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలియచేశారు. ఐలమ్మ మనువరాలు శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలుగా అవకాశం కల్పించడం షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్ల శంకర్‌కి ప్రజాపద్దుల కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించడాన్ని కూడా స్వాగతిస్తున్నామని తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిస్తామని పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం ద్వారా విదేశాలకు పంపించే బీసీ విద్యార్థుల సంఖ్యను 500కు పెంచుతామనే హామీలను కూడా నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ఎర్రబొజ్జు రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న కేంద్రబృందం

**మహబూబాబాద్,సెప్టెంబర్11,ప్రభాతవార్త:**
ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, చెరువులు, వంతెనలు, పాడిపంటల నష్ట వివరాలను పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు కల్నల్ కెపి సింగ్, మహేష్‌కుమార్, శాంతినాథ్ శివప్పకాగి, ఎస్‌కె కుష్వాహ, నియలకన్నన్, డాక్టర్ శశివర్ధన్, రాష్ట్ర డిజాస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవిందకుమార్, మైన్ అండ్ జియాలజీ సురేంద్రమోహన్‌లకు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కలెక్టర్ వెంట అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ నాగేంద్రరావు, తొర్రూరు ఆర్డీవో నర్సింహరావు, మరిపెడ తహశీల్దారు సైదులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## పోస్ట్‌మాస్టర్ వెంకటేష్‌కు గ్రామస్తుల ఘనంగా సన్మానం

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ పురంశెట్టి వెంకటేష్‌కు గ్రామస్తుల ఆధ్వర్యంలో బుధవారం పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. గ్రామంలో పోస్ట్ మాస్టర్ విధులు నిర్వహించిన వెంకటేష్‌కు ఇటీవల పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీర్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈ)గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల లక్ష్మిపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి చావన్‌లాల్‌నాయక్, కారోబార్ సుంక శ్రీనివాస్, గ్రామ నాయకులు రాపాక రాజేశ్వర్, రాపాక ప్రశాంత్, ఎర్ర అనిల్, అంతగిరి శేఖర్, రాపాక సుభాష్, కాల్వ దేవేందర్, ఉడ్డాల వీరయ్య, గుంటి సతీష్ పాల్గొన్నారు.

## డీజేలు పెడితే కేసులు నమోదు

**మానకొండూర్, ప్రభాతవార్త :**
గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాలవద్ద, గణేష్ నిమజ్జనం రోజు డీజేలు పెడితే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని మానకొండూర్ ఇంచార్జ్ సీఐ స్వామి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాల మతపెద్దలు, గణేష్ మండప నిర్వాహకులతో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూర్ సీఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండలపాల వద్ద భక్తి పాటలు మాత్రమే పెట్టుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రుణమాఫీ కానీ రైతులు ఆన్‌లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలి

**-- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



రుణమాఫీ కానీ రైతులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కానీ రైతుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు ఆన్‌లైన్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పరిశీలించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లేని వారికి సంబంధించి పంట రుణమాఫీ కొరకు సర్వే చేయడం జరుగుతున్నదని, ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేయడానికి గ్రామాల వారీగా దరఖాస్తులను ఆన్‌లైన్ లో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు రాం ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత దిడ్డి కృష్ణ సంస్మరణ సభ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణానికి చెందిన నేత్రదాత దిడ్డి కృష్ణ(52) ఈనెల 2న మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను నేత్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేత్రదాత నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఏర్పాటు చేసి వచ్చిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, జమ్మికుంట కన్వీనర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ఆర్‌ఎంపి రవి అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య వసంత, కూతరు సంధ్య, స్వామి గౌడ్, శివానందయ్య లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు, ధన్యావాదాలు తెలిపారు.